

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 19, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## వేసవిలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలి



16లో.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

2 లో..



# ఎండలు బాబోయ్ ఎండలు

- ఇప్పుడే 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు..
- ఉదయం 9గంటల నుంచే భానుడి ప్రతాపం
- ఏప్రిల్ మే నెలలో ఉండే ఎండలు ఇప్పుడే మండిపడుతున్నాయి
- పిల్లలు, వృద్దులు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు



వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త : ఇంకా చలికాలం పూర్తిగా గడవకముందే వాతావరణంలో మార్పులు ఒక్కసారిగా మారిపోయాయి. ప్రతి సంవత్సరం శివరాత్రి వరకు అయినా చల్లటి వాతావరణం ఉండేది ప్రతి శివరాత్రికి శివ శివ అనుకుంటూ చలి పోతుందనేది పెద్దల మాట. కానీ ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు ఒకసారిగా మారిపోయాయి గత వారం రోజులుగా జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. ఇప్పుడే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలు ముదురుతున్నాయి. రోజురోజుకూ పగటి పూట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. గతేడాది కంటేఈ ఏడాది ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే జంకుతున్నారు. జిల్లాలో మంగళవారం గరిష్టంగా 34 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



## భోజన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి



16లో..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో: ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలును మరింత మెరుగు పరచేందుకుమండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం..

## నేడు అమ్మవార్ల తిరగువారం పండుగ





2 లో..

- అమ్మలను యాదిచేసే రోజు మళ్లీవచ్చింది
- మేడారానికి పోటెత్తిన భక్తులు
- మేడారం, కన్నెపెల్లిలో పూజారులు తిరుగు పండుగకు సిద్ధం
- అమ్మవార్లకు నేడు ప్రముఖుల మొక్కులు

తాడ్వాయి ప్రభాతవార్త(18 ఫిబ్రవరి) : అమ్మవార్ల తిరుగు పండుగ రానెవచ్చింది. గత బుధవారం మేడారం సందర్శించని వాల్లందరు నేడు బుధవారం ప్రత్యేకంగా దర్శించుకోనున్నారు. మినిజాతరలో భక్కులరద్దీ బాగా ఉన్నది. వెసులుబాటు కాని (వాల్లందరు) భక్తులు బుధ, గురు రెండు రోజుల పాటిజరిగే అమ్మవార్ల తిరుగువారం పండుగను ఖచ్చితంగా వస్తారు. స్తానికులు కూడ ఈరోజు తిరుగువారం పండుగను ఏజెన్సీ లో నిర్వహించుటకు సిద్ధమయ్యరు. ఇండ్లన్నీ ఎర్రమట్టితో అలంకరించారు. ముగ్గులు, పెట్టి, పసుపు, కుంకుమలతో అలంకరించారు. సమ్మక్క సారలమ్మ పండుగను చేసేందుకు సిద్ధమయ్యారు. మేడారంలోని సమ్మక్క గుడిలో పూజారులు పూజారుల సంఘం అధ్యక్షులు సిద్దబోయిన జెగ్గారావు ఆద్వర్యంలో పూజారులు మునెందర్ ఇంట్లో ప్రత్యేక పూజలను చేస్తారు.

## విద్యార్థులతోనే ఎస్ఆర్‌కు గుర్తింపు

- ప్రణాళికా బద్ధంగా అకాడమీ సిలబస్
- విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ
- దేశం నలు మూలల నుండి విద్యార్థులు ఎస్ ఆర్ కు 100 కు 100 శాతం ప్లేస్మెంట్స్

హన్మకొండ బ్యూరో, (ప్రభాత వార్త) విద్యార్థుల వల్లనే ఎస్ ఆర్ కు మంచి గుర్తింపు వచ్చింది. ఎస్ ఆర్ లో ఒక ప్రణాళిక ప్రకారం అకాడమీ సిలబస్,దాని ప్రకారమే శిక్షణ ఇస్తున్నట్లు ,ఒక్క చదువే కాకుండా నేటి ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి..




16లో..

# ఎండలు బాబోయ్ ఎండలు

**మొదటిపేజీ తరువాయి**

ఉదయం 9గంటల నుంచే భానుడు భగభగ మండుతుండడంతో రోడ్లన్నీ నిర్మానుష్యంగా తయారవుతున్నాయి.నిన్న మొన్నటి వరకు చల్లగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా వేడెక్కగా... ఇక మున్ముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ప్రజల్లో ఆందోళన మొదలైంది. ఫిబ్రవరి మాసంలోనే ఇలా ఉంటే ఇక అసలు వేసవికాలం అయిన ఏప్రిల్ మే మాసాల్లో ఎండలు ఏ విధంగా ఉంటాయో అని వాతావరణ నిపుణులు భయపడుతున్నారు.

**పెరుగుతున్న విద్యుత్ వినియోగం, ఫ్యాన్లు ఏసీలకు పెరిగిన గిరాకీ**

సహజంగా మార్చ్ ,ఏప్రిల్ నెలల్లో ఫ్యాన్లు ఏసీలు ఆన్ చేయవలసిన అవసరం ఏర్పడేది కానీ గత వారం రోజులుగా పెరుగుతున్న ఎండ తీవ్రతకు ఉక్కబోతలు భరించలేక ప్రజలు ఫ్యాన్లు ఏసీల దుమ్ము దులుపుతున్నారు. ఏసీలు ,ఫ్యాన్లు లేనివాళ్లు అప్పుడే కొత్త ఏసీలు కొనుగోలు చేస్తుండడంతో ఏసీల షాపులు కల కల లాడుతున్నాయి .. ఏసీలు ఫ్యాన్లు ప్రజలు ఎక్కువగా వాడటంతో విద్యుత్తు వినియోగం కూడా గణనీయంగా పెరుగుతుంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది ఎండలు అత్యధికంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం పగటి ఉష్ణోగ్రతలు 28 33 డిగ్రీలకు వరకు నమోదు కాగా, రాత్రి ఉష్ణోగ్రతలు 18 డిగ్రీలకు పైగా ఉంటున్నాయి.

**ఎండలతో ఉక్కిరిబిక్కిరి....**

ఫిబ్రవరి నెలలోనే భానుడు భగ్గుమంటున్నాడు. దీంతో ఉష్ణోగ్రతలు పెండ్లిళ్ల సీజన్ ఉండడంతో ప్రజలు తలకు టవల్, కర్చీఫ్, టోపీలు, గొడుగులు ధరించి కనపడుతున్నారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం ,సాయంత్రం వేళలను ఎంచుకుంటున్నారు. ఇప్పుడే ఎండల నిమిత్తం బయటకు వెళ్లాల్సి వస్తే ఉదయం, సాయంత్రం వేళలను ఎంచుకుంటున్నారు. ఇప్పుడే ఎండల తీవ్రత ఇంత స్థాయిలో ఉంటే.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో ఎలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధానంగా వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు ఎండల కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొబ్బరి బోండాలు, నిమ్మకాయ నీల్లు, లస్సీలు, పండ్ల రసాలకు గిరాకీ పెరిగుతోంది.

**మార్చి, ఏప్రిల్, మేలో ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం...**

ఈ ఏడాది మార్చి, ఏప్రిల్, మే నెలలతో పాటు రోహిణి కార్తె ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం కనిపిస్తున్నది. ఇప్పటివరకు ఉన్న వాతావరణం వేరు, రానున్న కాలంలో పరిస్థితులు వేరుగా ఉండనున్నాయి. రాత్రిపూట చలి, మధ్యాహ్నం వేడిగా ఉంటుంది. దినసరి కూలీలు ఉదయం పూటనే పనులు పూర్తి చేసుకుని మధ్యాహ్నంలోగా ఇంటికి చేరుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇక నుంచి మధ్యాహ్నం పూట బయటకి వెళ్లాలంటే తప్పకుండా గొడుగులు వెంట తీసుకువెళ్లాలని చెబుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. మరో మూడు నెలలు ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నదని, వడగాలులు వీచే అవకాశాలు ఉన్నట్లు వైద్యనిపుణులు సూచిస్తున్నారు.

## రైతులను నిలువు మోసం చేసిన బాండ్ మొక్కజొన్న డీలర్లు..

**ప్రభుత్వ అధికారులు రైతులకు తక్షణమే న్యాయంచేయాలి.**
**బిజెపి పార్టీ డిమాండ్..**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త**



బహుళ జాతి మొక్క జొన్న బహుళ కంపెనీల డీలర్లు రైతుల నష్టపరిహారం దోచుకుంటున్నారని కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్ అన్నారు.మంగళవారం ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట,సతీష్ ఆధ్వర్యంలో రెవెన్యూ తహాశీల్దార్ కి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏ వో కి వినతి పత్రం అందజేశారు.బహుళ జాతి మొక్కజొన్న కొన్ని విత్తన కంపెనీలు అధిక దిగుబడి వస్తుందని రైతులకి ఆశ చూపించి రైతులకు మాయ మాటలు చెప్పి,మఛ్యపెట్టి గిరిజన రైతులను మోసం చేశారని అన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు 1,50,000 నష్టపరిహారాన్ని నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని ఆదికారులను కోరారు. రైతులకు తక్షణమే న్యాయం చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు. బహుళ జాతి మొక్కజొన్న విత్తన కంపెనీల పైన తగు చర్యలు తీసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు. రైతే దేశానికి వెన్నుముకని రైతు దేశానికి ఆదర్శమని రైతు లేకపోతే జీవనం మనుగడ అసాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రామెల్ల, రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ ,మండల కార్యదర్శి సాధన పల్లి విజయ్ మండల యువమోర్చా అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, కలవచర్ల నవీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పర్యటన

**వాజేడు ప్రభాత వార్త**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ గోపాలరావు మండల పరిధిలోని వాజేడు,పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మరియు ఏహెచ్ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బంది అందరికీ సమావేశం నిర్వహించి అన్ని జాతీయ కార్యక్రమాల మీద సమీక్ష చేయడం జరిగింది. ఇటువలే మరణించిన ఆశ్రమ పాఠశాల విద్యార్థి సోయం వినీత్, మరణ విచారణ లో భాగంగా ఏ హెచ్ ఎస్ పాఠశాల నందు పిల్లల యొక్క సిక్ రిజిస్టర్లు తనిఖీ చేసి పిల్లలకు ఏమేమి జబ్బులు వస్తున్నాయి వాటిని ఎలాంటి మందులు ఇస్తున్నారో అలాగే రిఫరల్ సేవలు ఏ విధంగా అందుతున్నవి వాటి గురించి అడిగి రికార్డు చూసి తగు సూచన చేశారు . హాస్టల్లో సందర్శించే వంటశాలను పరిశీలించి విద్యార్థులు నిద్రిస్తున్న గదలను కూడా పరిశీలించడం జరిగినది. దోమల భారీ నుండి రక్షించకొనుటకు దోమతెరలు వాడవాలని కిటికీలకు జాలీలు వాడవాలని సూచించారు. పదవ తరగతి చదువుతున్న పిల్లలకు పరీక్షలు సమీపిస్తున్న వేళ మానసికంగా ఏ విధంగా దదృఢంగా ఉండాలి పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి అనే విషయాలని తెలియజేశారు. మృతి చెందిన సోయం వినీత్ ఇంటిని సందర్శించి ఆ మృతికి గల కారణాలను తల్లి మరియు మేనమామ మరియు తాతయ్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్,డాక్టర్ యోషిత ,, వేణుగోపాలకృష్ణ గ ,, సంగీత , స్టాఫ్ నర్స్ అనూష, ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ , హాస్టల్ వార్డెన్ శ్రీను , ఎమ్మెల్ హెచ్ పి నవీన్ తదితరులు పాల్గొన్నారు.





## నేడు అమ్మవార్ల తిరుగువారం పండుగ

**మొదటిపేజీ తరువాయి**

అమ్మవార్లకు ఆడ బిడ్డలు అయిదుగురు పూజలు చేస్తారు. అక్కడినుంచి గుడికి వచ్చి గుడిలో దేవతకు పూజలు చేసి యాటను మొక్కి దూప,దీపనైవేద్యం సమర్పించుతారు. యాటమాంసాన్ని సమపాల్లలో పూజారుల ఇండ్లలో పంచుతారు.రాత్రితో ఉపవాసం ముగుస్తాయి. మళ్లీ ఏడాదికి మహాజాతరకు వస్తామని దీవించమని కోరుతారు. పూజారులు కొక్కెర కృష్ణ,మునేందర్,పెద్ద మనిషి,సమ్మయ్య,వసంతరావు, స్వామి సురేందర్ ఆలయ అర్చకులు అరుణ్, అనిల్ ,భోజారావు,జనార్దన్, పాపారావు, కొక్కెర రమేష్, తదితరులు, ఇదే విధంగా కన్నెపెల్లిలో కన్నెపెల్లిలోని, సారలమ్మ గుడిలో కాకసారయ్య ప్రత్యేక పూజలు చేస్తారు. సారలమ్మకు పూజలు నిర్వహిస్తారు.పూజారులు పూజలు చేసి మొక్కులు సమర్పించెదరు. ఈరోజుతో అమ్మవార్లు ఆలయాల్లో కొలువుదీరి ఉంటారు.

**తిరుగువారం భక్తుల మొక్కులు**

తిరుగువారం సైతం తిరుగు పండుగ మొక్కులు సమర్పించుతున్నారు. మినిజాతరకు పొలంపనుల్లో ఉన్నవారంతా ఇప్పుడు తీరికగా తిరుగు వారం కు ఇండ్లలో చాలామంది చేస్తున్నారు. ఇంకా కొందరు మేడారాన్ని సందర్శించుటకు సిద్ధమయ్యారు. జాతర పరిసరాలన్నీ ,భక్తులతో కిటకిట కానున్నాయి.

## భూసారా పరీక్ష పత్రాల ఆధారం గా సిఫారసు చేసిన ఎరువుల వాడుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి మహేష్**



**వాజేడు ప్రభాత వార్త**

రైతులు భూసార పరీక్ష పత్రాల ఆధారంగానే సిఫారసు చేసిన పంటలను వేసుకొని, సిఫారసు మేరకు ఎరువులను వాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్ సూచించారు. మంగళవారం అరుణాచల పురం మరియు టేగులగూడెం గ్రామాల లోని రైతులకు భూసారా పరీక్ష పత్రాల ప్రాముఖ్యత ను వివరించారు. ఎక్కువ మొత్తం లో ఎరువులు వాడితే భూమి పొరల్లో వున్న ఉపయోగపడే సూక్ష్మజీవులు చనిపోయి భూసరం తగ్గే అవకాశం ఉందని తెలిపినారు, అంతేకాకుండా, జనుము, జీలుగా, పిల్లి పెసర వంటి పచ్చి రొట్ట ఎరువులు పంట కు ముందు వేసుకొని భూమి లో కలియదున్నితే సేంద్రియ కార్బణం పెరగడం తో పాటు భూమి సారవంతం అవుతుందని తెలిపారు. పంట కోతలు అయిపోయన తర్వాత వేసవి కాలం లో వ్యవసాయ శాఖ తరుపున భూసారా పరీక్షల కొరకు మట్టి నమూనాలు మళ్ళీ సేకరిస్తామని తెలిపినారు, ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారు లు హరీష్, జాఫర్ రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణత పై ఉపాధ్యాయులకు సూచనలు..

**ఏటిడిఓ క్షేత్ర య్యచిరుతపల్లి 2 ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏటిడిఓ**

**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార**

పదవతరగతి ఉత్తీర్ణత పై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఏటిడిఓ క్షేత్రయ్య అన్నారు.ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రం లోని చిరుతపల్లి 2ఆశ్రమ బాలికల పాఠశాలను ఏటిడిఓ క్షేత్రయ్య సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత 100 పెంచాలని ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. విద్యతో అన్ని సాధ్యమోతాయి అని అన్నారు. విద్యార్థుల వంట, టాయిలెట్స్, పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య విషయం లో తగు జాగ్రత్త పాటించాలని, ఏఎన్ఎం అందుబాటులో ఉండాలని అన్నారు. పాఠశాల లో ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సవక నాగరాజు, ఉపాధ్యాయులు,విద్యార్థులు వున్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం బిజెపితోనే సాధ్యం

**-మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్**

మరిపెడ,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):



దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని అది బిజెపితోనే సాధ్యమవుతుందని మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను దశలవారిగా పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుటకై పులి సరోత్తమ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు ఈ కార్యక్రమంలో మానుకోట మాజీ ఎంపి సీతారాంనాయక్, బిజెపి నాయకులు గాదె రాంబాబు, కట్టోజు గంగాధర్, చీకటి మహేష్, నగేష్, సుధాకర్, రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న జిలేబి వ్యాపారస్థుడు

**-మురికి కాలువ ప్రక్కనే జిలేబి విక్రయిస్తున్న వైనం**

మహబూబాబాద్,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):




మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చిరుతిండి, రోడ్డుపై బండి పెట్టేవారు మురికి కాలువల ప్రక్కనే పెట్టి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వివరాల్లోకి వెళితే జిల్లాకేంద్రంలోని తొర్రూరు బస్‌లు ఆగే బస్టాండ్ సమీపంలో ఒక జిలేబి బండి నిర్వాహకుడు మురికి కాలువ ప్రక్కనే పెట్టి స్వీట్స్ తదితర తినుబండారాలను విక్రయిస్తున్నాడు. అక్కడ కూర్చొని తినేవారికి మురికి కాలువ దుర్వాసనతో పాటు మరో పక్క రోడ్డుపై ఉన్న దుమ్ముదూళి మొత్తం సదరు జిలేబి బండ్లో ఉన్న స్వీట్లపై పడగా అవి తింటున్న ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. జిలేబి బండి చుట్టూ కనీసం గ్లాసులు లేకుండా అపరిశుభ్రంగా ఉంది. చుట్టుప్రక్కల ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేట్ కార్యాలయాలు, బ్యాంకులు ఉండడంతో నిత్యం వేలాది మంది ప్రజలు, ప్రయాణికుల వాహనాలు రావడంతో స్వీట్లపై దుమ్ము పేరుకపోయి ఉండగా అట్టి స్వీట్లను ప్రజలకు విక్రయించి సదరు యజమాని వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కనీసం లైసెన్స్ లేకుండా బండి నిర్వహిస్తూ ప్రజల అనారోగ్యానికి కారణం అవుతున్న సదరు యజమానిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలి

**-ఎస్సై బొలగాని సతీష్**

మరిపెడ,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని మరిపెడ ఎస్సైలు బొలగాని సతీష్, సంతోష్‌లు అన్నారు. మంగళవారం మున్సిపాలిటికేంద్రంలోని కేరళ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన వార్షికోత్సవానికి వారు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువులో ముందుకు వెళ్లాలన్నారు. ఉన్నత శిఖరాలను అదిరోహించడానికి పదోతరగతి పరీక్షలే కీలకం అన్నారు. పదో తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచిపేరు తీసుకరావాలన్నారు. భవిష్యత్తులో చెడువ్యసనాలకు అలవాటు పడకుండా మంచి మార్గాలను ఎంచుకోవాలన్నారు. స్కూల్ డైరెక్టర్లు జర్పుల కాలునాయక్, అఫ్జల్, ప్రిన్సిపల్ బెన్ని థామస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# సాయిపూజిత చిట్‌ఫండ్ మోసానికి గురైన ప్రభుత్వ ఉద్యోగులు

**-చిట్‌ఫండ్ డబ్బులు ఇవ్వకపోగా పోలీసు బాస్‌లతో బెదిరింపులు**

**-న్యాయం జరుగకపోతే చావే శరణ్యం అంటున్న బాధితులు**

బయ్యారం,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):





సమాజంలో నమ్మించి ఆర్థిక మోసాలు చేయడం నిత్యం పరిపాటిగా మారింది. చిట్‌ఫండ్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారిని చిట్ డబ్బులు కట్టించుకొని అవసరానికి చిట్టిపాట పాడినా చిట్‌ఫండ్ నిర్వాహకులు షూరిటీల పేరుతో ముగ్గురి ప్రభుత్వ ఉద్యోగుల ఖాళీ చెక్కులను తీసుకొని బెదిరింపులకు పాల్పడడంతో పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కారు. న్యాయం చేయాల్సిన పోలీసులు చిట్‌ఫండ్ యజమానులకు వత్తాసు పలుకుతున్నారని బాధితులు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే బయ్యారం మండలానికి చెందిన దాసరి వెంకటప్పయ్య, జనార్ధన్‌లు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో సాయిపూజిత చిట్‌ఫండ్ కంపెనీలో రెండు చిట్టీలు వేశారు. బయ్యారం మండలం గంధంపల్లికి చెందిన సాయిపూజిత చిట్‌ఫండ్‌కు చెందిన రేపల్లె నరేష్‌కుమార్ మాయమాటలు చెప్పి 2021అక్టోబర్ మాసంలో ఐదు లక్షల చిట్టీని నెలకు రూ.10వేల చొప్పున 2023 అక్టోబర్ వరకు 25నెలలు కట్టిన చిట్టిపాట రూ.3,33,000/- పాడిన అనంతరం బాధితుల నుండి చిట్టిపాట షూరిటీ ఉద్యోగులు అశోక్, ఆంజనేయుల నుండి సంబందిత పత్రాలను తీసుకున్నారు. ఇద్దరి చిట్టి డబ్బులు నేటికి ఇవ్వకుండా వాయిదాలు పెడుతూ బయట పెద్దమనుషుల సమక్షంలో జనవరి జనవరి 10వరకు చిట్టిపాట డబ్బులను ఇచ్చే వరకు నరేష్‌కుమార్ తమ స్థిర, చర ఆస్తులను అప్పగించనున్నట్లు కోర్టు బాండ్‌పేపర్ రాయగా జనవరి 15న తన కారును బాధితులకు ఇచ్చి వారం రోజుల్లో డబ్బులు కట్టి కారును తీసుకెళ్లానని తెలిపారు.

**-పోలీస్ అధికారులతో బెదిరింపులు:**

దాసరి వెంకటప్పయ్య,దాసరి జనార్ధన్‌లకు చిట్టి డబ్బులు ఇవ్వకుండా చిట్‌ఫండ్ యజమాని పోలీస్ అధికారులతో ములాఖత్ అవడంతో వారికి ఇంటికి అర్ధరాత్రి పోలీసులు వెళ్లి భయభ్రాంతులకు గురిచేశారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల జీతంతో కొంత డబ్బును చిట్టి కట్టగా చిట్‌ఫండ్ వారు డబ్బులు ఇవ్వకపోవడంతో సతమతం అవుతున్న క్రమంలో పోలీసుల వేదింపులు వారం రోజుల నుండి ఎక్కువ అయ్యాయని ఇతని చిట్‌ఫండ్ కంపెనీ ద్వారా అనేకమంది మోసపోయినట్లు ఆలస్యంగా గ్రహించామని ఆరోపించారు. తోటి ప్రభుత్వ ఉద్యోగి అని చూడకుండా పోలీసులు వేదింపులతో మా నాన్న అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో పోలీసుల వేదింపులతో సూసైడ్ చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబంలో ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులు ఉండగా మమ్ములను ఉద్యోగాలు చేసుకోనివ్వకుండా పోలీసుల ద్వారా కేసులు పాలు చేస్తామని మీ ఉద్యోగాలను ఊడగొడుతామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో చిట్‌ఫండ్‌ల పేరుతో ప్రభుత్వ ఉద్యోగులను మోసం చేసిన వారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని లేనియెడల మాకు చావే శరణ్యమని దీనిపై కాలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని తెలిపారు.

## ముగిసిన 10వ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

మరిపెడ,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):




ఈ నెల 14 నుండి 18వరకు మరిపెడ మండలంలోని గెజిటెడ్ హెడ్‌మాస్టర్ అనంతరావు, ఆంగ్ల ఉపాధ్యాయులు బయగాని రామ్మోహన్, గణిత ఉపాధ్యాయులు ఎన్.వవన్‌కుమార్‌లతో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ టీం పదోవ తరగతిలో పాఠశాల స్థాయిలో వేసే నిర్మాణాత్మక మూల్యాంకనం 20మార్కుల అంతర్గత మార్కులను మరిపెడ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ గుండెపూడి, మహాత్మ జ్యోతిబాపూలే మరిపెడ, జెడ్పిహెచ్ఎస్ తానంచెర్ల, భారతి విద్యామందిర్, సెయింట్ అగస్టిన్, మాంటిసోరి, మోడల్‌స్కూల్, సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ పాఠశాలల్లో పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయా పాఠశాలల్లో 10తరగతుల్లో నిర్మాణాత్మక మూల్యాంకనంలో 20మార్కులను వేసే విషయంలో ఉపాధ్యాయ బృందానికి తగిన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ మార్కులను ఈ నెల 21 నుండి 28వరకు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇంటర్నల్ మార్కుల పరిశీలనలో మరిపెడ మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలి

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):

ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరాచేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆకుల రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలంలు కోరారు. మంగళవారం సంబందిత వినతిపత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయ అధికారి ధరావత్ హల్యానాయక్‌కు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే వారికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తామని ప్రకటించారని అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా ఇల్లు కట్టుకునే ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ఆన్‌లైన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలన్నారు. వెల్ఫేర్ బోర్డు సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘాల నాయకులతో సలహా మండలి ఏర్పాటు చేయాలని, కార్మికులు ప్రమాద వశాత్తు మరణిస్తే రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు ఇవ్వాలని, ప్రసూతి, పెళ్లి కానుకలను రూ.లక్షకు పెంచాలన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటారు సైకిళ్లను అందజేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికై రాబోయో రోజుల్లో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లా నాయకులు కోటేశ్వరరావు, తదితరులున్నారు.

# కూరగాయాల సాగుతో అధిక లాభాలు

**-జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి మరియన్న**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి18,(ప్రభాతవార్త):



జిల్లాలో రాబోయే వేసవిలో రైతులు కూరగాయాల సాగుతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం స్థానిక రైతువేదికలో కూరగాయాల సాగుపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జిల్లాలో 2537ఎకరాల్లో రైతులు కూరగాయాలు సాగుచేస్తున్నారన్నారు. జనవరి,ఫిబ్రవరి,మార్చి నెలల్లో టమాట, వంగ, గోరుచిక్కుడు, బెండ, దోస, సొర, ఆకుకూరలు, కొత్తిమీర, పుదీన తదితర కూరగాయాల సాగు లాభదాయకం అన్నారు. ఆధునిక పద్దతుల ద్వారా ఎత్తైన మడులు, పందిరిపై సాగు, ట్రెల్లీస్ పద్ధతిలో బిందు సేద్యం, మాల్చింగ్ విధానం, సేంద్రియ పద్దతులను పాటించడం వలన నాణ్యమైన దిగుబడులతో పాటు 30నుండి 40శాతం ఉత్పత్తి అధనంగా పెరుగుతుందన్నారు. రైతులు వర్మికాంపోస్ట్, వేప పిండి, కానుగపిండి, వేప నూనె వాడకంతో పాటు పూర్తి సేంద్రియ పద్దతుల్లో, ఆదునిక పద్దతుల్లో సమీకృత వ్యవసాయాన్ని చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఆయిల్‌ఫామ్ తోటలలో అంతర పంటలుగా కూరగాయాల సాగున ప్రోత్సహించేందుకు ఎకరానికి రూ.2100రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస రావు, వ్యవసాయ అధికారులు తిరుపతిరెడ్డి, రాజు, రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని ఓడించాలి

**-ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యాసంస్తల అధినేత నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేవారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు దయ్యం పోచయ్య మాట్లాడారు. కరీంనగర్, నిజాంబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ఓడించాలని పిలుపునిచ్చారు. నరేందర్ రెడ్డి అనే ఆల్ఫోర్స్ విద్యాసంస్తల అధినేత తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సుమారుగా 60బ్రాంచీలను నడిపిస్తున్నట్లు ఆరోపించారు. అందులో చదువుకున్నటువంటి విద్యార్థిని, విద్యార్థులను ఫీజుల పేరుతో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కేవలం తన వ్యాపారమైన విద్యా సంస్తలను అభివృద్ధి



చేసుకోవడానికి తప్ప నిరుద్యోగుల సమస్యల మీద కనీస అవగాహన లేనటువంటి వ్యక్తి నరేందర్ రెడ్డి అని, ఇతన్ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిస్తే గతంలో గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి తన విద్యాసంస్థల్ని అభివృద్ధి చేసుకోవడంతో దృష్టి పెట్టినట్లుగా నరేందర్ రెడ్డి కూడా గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీగా గెలిస్తే తన విద్యాసంస్థల అభివృద్ధి కోసమే పని చేస్తాడనే కానీ గ్రాడ్యుయేట్స్ గురించి కౌన్సిల్లో ఎలాంటి ప్రస్తావన తీసుకురాడని, అందుకోసం గ్రాడ్యుయేట్స్ వ్యక్తులుగా ఆలోచించి తమ ఓటు హక్కును మంచి వ్యక్తికి వేసి నరేందర్ రెడ్డిని ఓడించాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. అంతేగాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది కాబట్టి తన వ్యాపారమైనటువంటి విద్యా సంస్తలను అభివృద్ధి చేసుకుంటూ ప్రైవేట్ యూనివర్సిటీలకు పర్మిషన్లు తెప్పించుకోవడం తప్ప తనకు విద్యార్థుల పట్ల గాని, నిరుద్యోగుల పట్లగానీ మానవత్వం ఉండదని, అందుకొరకే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డికి వ్యతిరేఖంగా గ్రాడ్యుయేట్స్ ఆలోచన చేసి మంచి వ్యక్తిని ఎన్నుకోవాలని ప్రజా సంఘాల తరపున విజ్ఞప్తి చేస్తున్నట్లు ప్రకటించారు. సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు అక్కల బాపు, పీక కిరణ్, అయితే బాపు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తులో మంచి విద్యావకాశాలు పొందాలి

**-కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి**

**-టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులకు సన్మానం**

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



విద్యార్థులు భవిష్యత్తులో మంచి విద్యా అవకాశాలు పొందాలని కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి అన్నారు. ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్ ఆన్‌లైన్ విధానంను కాటారం జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కాటారం మండల విద్యాధికారిణీ శ్రీదేవి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు, ఎఫ్‌పిఎస్‌టి జిల్లా అధ్యక్షులు బి.రఘునాథ్ రెడ్డి హాజరై టెస్టులో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు శాలువాలతో ఘనంగా సన్మానింపజేశారు. భవిష్యత్తులో మంచి విద్యా అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన మణిదీప్, అలేఖ్య, అభిరాం కళ్యాణ్ ఆన్‌లైన్ టెస్ట్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వారితో పాటు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రాజేందర్, రాజయ్య పాల్గొన్నారు.

## మద్యం అమ్మకాలపై ఎక్సైజ్ డైరెక్టర్‌కు ఫిర్యాదు..!

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మల్హార్‌రావు, మహదేవపూర్, పలిమెల మండలాల్లో గల మద్యం దుకాణాలలో బ్రాండెడ్ బీర్లు, క్వార్టర్లు బెల్టు షాపులకు స్టిక్కరింగ్ వేసి విక్రయిస్తున్నట్లు కాటారం గ్రామ పంచాయతీకి చెందిన రామిళ్ల రాజబాపు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ విబి కమలహాసన్ రెడ్డిని కలిసి మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ప్రకటనలో తెలిపారు. వెంటనే ఎక్సైజ్, మద్యం దుకాణదారులందరి సిండికేట్ వ్యవహారాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ చేసి సామాన్యులకు బ్రాండెడ్ మద్యం మద్యం దుకాణ కౌంటర్‌లలో అమ్మిపించే విధంగా చూడాలని, మండలానికి రెండు ఉన్న మద్యం దుకాణాలు వేరువేరు ప్రాంతాల్లో పెట్టుకునే విధంగా జిల్లా అధికారులను ఆదేశిస్తూ, సామాన్యులకు బ్రాండెడ్ మద్యం అందకుండా బెల్ట్ షాపుల్లోనే కొనుక్కునే విధంగా తతంగాన్ని దగ్గరుండి నడిపిస్తున్న ఎక్సైజ్ అధికారులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మొగిలి

*చిట్యాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*



ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా రెండవసారి వార్త విలేఖరి కటుకూరి మొగిలిని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా చింతల మహేందర్ (నమస్తే తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా గజనాల మహేందర్ (వెలుగు), సహాయ కార్యదర్శిగా సామల ధనుంజయ (జనం సాక్షి) కోశాధికారిగా బుర్ర చక్రపా ణి (ఆంధ్రప్రభ), కార్యవర్గ సభ్యులుగా గుర్రం రామ్ చందర్, ఆకుల హరీష్, చింత కింది శ్రీనివాస్, కోడెల సదానందం, గుర్రం శంకర్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొగిలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు నివేషణ స్థలాలు, ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**-మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఓ నరేష్**

**-కాటారం కస్తూరిభా విద్యాలయం తనిఖీ**

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని కాటారం మండల ప్రత్యేకాధికారి, డిఆర్‌డిఓ నరేష్ అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కిచెన్, వంట సామాన్లు, టాయిలెట్స్‌లను పరిశీలించి తగు సూచనలు చేశారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు, బోధన సిబ్బంది హాజరును క్షుణ్ణంగా పరిశీలించారు. పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ అద్దూరి బాబు, యంపిఓ పిల్లి వీరస్వామి, కస్తూరిబా ప్రిన్సిపాల్ చల్ల సునీత, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ పాల్గొన్నారు.

## ఉచితంగా తాటికల్లు, గుడాలు పంపిణీ

*రేగొండ, ఫిబ్రవరి 18 ప్రభాత వార్త :*



శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో కొంతమంది గౌడ కులస్తులు ఉచితంగా తాటికల్లు, గుడాలు పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన గుండెబోయిన బాబు, గుండెబోయిన రమేష్, బండి రమేష్ లు ప్రతి ఏటా శ్రీ రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం పురస్కరించుకొని ఉచితంగా తాటికల్లు పంపించేస్తారు. అదేవిధంగా మంగళవారం రేణుక ఎల్లమ్మ వార్షికోత్సవాన్ని సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తాటి వనంలో తాటికల్లు ప్రియులకు ఉచితంగా తాటికల్లు, గుడాలు పంపించేశారు. రేణుక ఎల్లమ్మ తమపై ఆశీస్సులు ఉండాలని ప్రతి ఏటా ఉచితంగా పంపించేస్తున్నట్లు వారు తెలిపారు. తాటి వనంలో అన్ని కులాల వారు ఉచితంగా పంపించేసిన కల్లును సేవించి ఆనందం వ్యక్తం చేశారు. తాటికల్లు, గుడాలు పంపిణీ చేసిన గౌడ్ అన్నల కుటుంబాలు చల్లంగా ఉండాలని ఆశీర్వదించారు.

## టెన్త్ విద్యార్థులు ప్రణాళిక అబద్ధంగా చదవాలి

**డిఇఓ రాజేందర్**

*చిట్యాల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*



టెన్త్ విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని డిఇఓ ముద్దమల్ల రాజేందర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ ను ఆయన సందర్శించారు. వివిధ రకాల రికార్డులను పరిశీలించి, టెన్త్ విద్యార్థుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని కోరారు. సెక్టోరియల్ అధికారి రాజగోపాల్ విద్యార్థులకు వివిధ రకాల సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని కోరుతూ, సంతృప్తిని వ్యక్తం చేశారు. వారి వెంట ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ రఘుపతి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ కూచనపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయులు బొమ్మ రాజమోళి, నీలిమారెడ్డి, సుజాత, విజయలక్ష్మి, కల్పన, ఉస్మానాలి, మోనిక, ఫిజికల్ డైరెక్టర్ సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**కాటారం ఎస్సై మ్యాక అభినవ్**

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని ట్రాక్టర్ ఓనర్స్, డ్రైవర్లకు ఎస్సై మ్యాక అభినవ్ మంగళవారం ముఖ్య సూచన చేశారు. ట్రాక్టర్ నడిపే డ్రైవర్ కు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని, వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్, రేడియం స్టిక్కర్స్, వాహనానికి నంబర్ ప్లేట్ లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న సదయ్యను పరామర్శించిన గోవింద్ నాయక్

*ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*

వెంకటా పూర్ మండలం పట్వారీ పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అబ్బన బోయిన సదయ్య గారు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా సదయ్య గారిని కలిసి ఆయన యొక్క ఆరోగ్య యోగక్షేమం తెలుసుకొని ఏమి ఆధైర్య పడవద్దు పార్టీ అండగా ఉంటూ అనే విధాలుగా ఆదుకుంటుందని ఆయనకు భరోసా ఇచ్చారు.

# సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( మహిళ ) అనంతసాగర్

## స్వయంప్రతిపత్తిని సాధించింది! చైర్మన్ వరదా రెడ్డి

*ప్రభాతవార్త హనుమకొండ (విద్యా విభాగం) ఫిబ్రవరి 18 :*

తమ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్(గిబిది) కమిషన్ మరియు జేఎన్టీయూ హైదరాబాద్ (రిబిగిగ్ బీ) ప్రతిపత్తిని మంజూరు చేసినట్లు చేసినట్లు ప్రకటించడం గర్వంగా ఉందని, ఈ మైలురాయి గురించి సుమతి రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( మహిళ ) చైర్మన్ శ్రీ ఎ. వరదారెడ్డి మాట్లాడుతూ, "ఈ స్వయంప్రతిపత్తి స్థితి కళాశాలకు అదనపు ప్రకాశాన్ని తెస్తుందనీ, విద్యాపరమైన ఆవిష్కరణలు మరియు వృత్తిపరమైన వృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తుందనీ,ఇది విద్యార్థులకు మరియు అధ్యాపకులకు అందించే అవకాశాల పట్ల మేము సంతోషిస్తున్నాము" అని అన్నారు. ఈ కొత్త హోదాతో, కళాశాల తమ పాఠ్యాంశాలను రూపొందించడంలో, మూల్యాంకన ప్రమాణాలను సెట్ చేయడంలో మరియు కొత్త, పరిశ్రమ సంబంధిత ప్రోగ్రామ్‌లను పరిచయం చేయడంలో మెరుగైన సౌలభ్యాన్ని కలిగి ఉంటుంది. ఈ స్వయంప్రతిపత్తి సంస్థ తన విద్యార్థులకు సుసంపన్నమైన విద్యా అనుభవాన్ని అందించడానికి మరింత శక్తినిస్తుంది, ప్రపంచ శ్రామిక శక్తి యొక్క డైనమిక్ సవాళ్లకు వారిని సిద్ధం చేస్తుంది. ఈ మైలురాయి గురించి ఇంకా మాట్లాడుతూ శీళిగిజూ నిలకడగా అత్యుత్తమ ప్లేస్‌మెంట్ రికార్డును కొనసాగిస్తోందని, విద్యార్థులందరూ ప్రతిష్టాత్మక బహుళజాతి కంపెనీలలో (టీవిదిలు) స్థానాలను పొందుతున్నారని ఆయన తెలిపారు. ఇది శీళిగిజూ అమలు చేసే విద్య యొక్క నాణ్యత మరియు పరిశ్రమకేంద్రీకృత విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రతి విద్యార్థి వారి కెరీర్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని కలిగి ఉంటారని నిర్ధారిస్తుంది. కళాశాల అద్భుతమైన విద్యా ఫలితాలను మరియు దాని విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించడంలో ఖ్యాతిని కూడా కలిగి ఉంది సురక్షితమైన క్యాంపస్ మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది, ఇది ప్రతి విద్యార్థి యొక్క విద్యా మరియు వ్యక్తిగత వృద్ధికి మద్దతుగా రూపొందించబడింది. శీళిగిజూ ప్రిన్సిపల్ రజనీ రెడ్డి మాట్లాడుతూ, విద్యాపరమైన నైపుణ్యం మరియు విద్యార్థి సంక్షేమానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని మరియు శీళిగిజూ ఈ ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, విద్య ద్వారా మహిళలను సాధికార పరచడం, వారు విద్యాపరంగా మరియు వృత్తిపరంగా రాణించగల భవిష్యత్తును సృష్టించే లక్ష్యంలో సంస్థ స్థిరంగా ఉంది. వివిధ విభాగాల అధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, అధ్యాపకులు, సిబ్బంది అందరూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. వారు ఈ అద్భుతమైన విజయానికి దారితీసిన కృషి మరియు అంకితభావాన్ని కొనియాడారు మరియు విద్యా అనుభవాన్ని మరింత మెరుగుపరచడానికి తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.




# విద్యార్థులతో నే ఎస్ ఆర్ కు గుర్తింపు...

**ప్రణాళికా బద్ధంగా అకాడమీ సిలబస్ ...**

**విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ...**

**దేశం నలు మూలల నుండి విద్యార్థులు ఎస్ ఆర్ కు ....**

**100 కు 100 శాతం ప్లేస్మెంట్స్...**

*హన్మకొండ బ్యూరో, ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త)*

విద్యార్థుల వల్లనే ఎస్ ఆర్ కు మంచి గుర్తింపు వచ్చింది. ఎస్ ఆర్ లో ఒక ప్రణాళిక ప్రకారం అకాడమీ సిలబస్,దాని ప్రకారమే శిక్షణ ఇస్తున్నట్లు ,ఒక్క చదువే కాకుండా నేటి ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి 100కు 100 శాతం ప్లేస్మెంట్ ఇవ్వడం జరిగింది అని దీంతో దేశం నాలు మూలల నుండి ఎందరో విద్యార్థులు ఎస్ ఆర్ లో విద్యను అభ్యసిస్తున్నారు అని ఎస్ ఆర్ విద్యా సంస్థలు చైర్మెన్ వరదారెడ్డి అన్నారు.మంగళ వారం హన్మకొండలోని కాకాజీ కాలని లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమతీ రెడ్డి మహిళ కళాశాల కు (యు జి సి ) యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ,(జె ఎన్ టీ యు ) జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ నుండి స్వయం ప్రతి పత్తి హోదా వచ్చిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ముఖ్య నగరాలలో గల కళాశాలలకు దీటుగా సుమతీ రెడ్డి మహిళ కళాశాల విద్యార్థినులకు కావలిసిన మెలకువలు నేర్పించి వివిధ రంగాల్లో రాణించడానికి దోహదం చేస్తున్నాము అని అన్నారు.స్వయం ప్రతి పత్తి హోదా వలన అకడమిక్ మెరుగు దల ,సాంకేతిక అభివృద్ధి ,కళాశాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఈ స్వయంప్రతిపత్తి సంస్థ తన విద్యార్థులకు సుసంపన్నమైన విద్యా అనుభవాన్ని అందించడానికి మరింత శక్తినిస్తుంది, ప్రపంచ శ్రామిక శక్తి యొక్క డైనమిక్ సవాళ్లకు వారిని సిద్ధం చేస్తుంది. నిలకడగా అత్యుత్తమ ప్లేస్‌మెంట్ రికార్డును కొనసాగిస్తోందని, విద్యార్థులందరూ ప్రతిష్టాత్మక బహుళజాతి కంపెనీలలో స్థానాలను పొందుతున్నారని ఆయన తెలిపారు. ఇది అమలు చేసే విద్య యొక్క నాణ్యత మరియు పరిశ్రమకేంద్రీకృత విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రతి విద్యార్థి వారి కెరీర్‌లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని కలిగి ఉంటారని ఆయన అన్నారు.కళాశాల అద్భుతమైన విద్యా ఫలితాలను మరియు దాని విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధిని పెంపొందించడంలో ఖ్యాతిని కూడా కలిగి ఉంది అన్నారు. సురక్షితమైన క్యాంపస్ మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది, ఇది ప్రతి విద్యార్థి యొక్క విద్యా మరియు వ్యక్తిగత వృద్ధికి మద్దతుగా రూపొందించబడింది అని అన్నారు . సుమతీ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ రజనీ రెడ్డి మాట్లాడుతూ, విద్యాపరమైన నైపుణ్యం మరియు విద్యార్థి సంక్షేమానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని అని అన్నారు. ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, విద్య ద్వారా మహిళలను సాధికార పరచడం, వారు విద్యాపరంగా మరియు వృత్తిపరంగా రాణించగల భవిష్యత్తును సృష్టించే లక్ష్యంలో సంస్థ స్థిరంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, అధ్యాపకులు, సిబ్బంది అందరూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అద్భుతమైన విజయానికి దారితీసిన ప్రతి ఒక్కరి కృషినీ,అంకితభావాన్ని ఆమె కొనియాడారు.

# 3హత్య కేసును చేదించిన పోలీసులకు సన్మానం.!

*శాయంపేట, ఫిబ్రవరి 18 ,ప్రభాతవార్త:*

శాయంపేట మండలం ఆరెపల్లె గ్రామానికి చెందిన బొందమ్మ అనే మహిళను ధర్మారం దగ్గర హత్య చేసిన సంఘటన 2023లో జరిగిందని సీఐ రంజిత్ రావు తెలిపారు. సీఐ తెలిపిన ఈ కేసు వివరాలు ఇలా ఉన్నాయి... శాయంపేట మండలం ఆరెపల్లె గ్రామానికి చెందిన బొందమ్మ అనే మహిళను అదే గ్రామానికి చెందిన రాజిరెడ్డి అనే వ్యక్తి హత్య చేశాడని తెలిపారు. ఈ కేసు ని పరకాల ఏసిపి సతీష్ బాబు, సెంట్రల్ జోన్ డిసిపి రవీందర్ విచారణ చేపట్టారు. ఈ కేసు విషయంలో వరంగల్ సిపి పరకాల సిఐ కి సిఫార్సు చేయగా, ఈ కేసులో పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్, దామెర ఎస్సై అశోక్, ఏఎస్ఐ రాజు, కానిస్టేబుల్ సతీష్, అశోక్ లు సాంకేతిక పరమైన ఆధారాలతో కేసును చేదించి , నేరస్తుడు రాజిరెడ్డిని పట్టుకొని పరకాల సీఐ కి అప్పచెప్పామని సీఐ తెలిపారు. ఈ హత్య కేసుని ఛేదించిన శాయంపేట పోలీసులకు, మృతురాలు బొందమ్మ కుమారుడు వడికాల రాజేశ్వరరావు, కోడలు జ్యోతి మంగళవారం పోలీస్ స్టేషన్లో సీఐ రంజిత్ రావు, ఎస్సై పరమేష్, కానిస్టేబుల్ సతీష్ కు శాలువతో సన్మానం చేసి, స్వీట్లు తినిపించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు అడప ప్రభాకర్, పగడాల కృష్ణయ్య, దామర కొండ కొమురయ్య, ఫాస్టరు సదానందం, నగిలేగాని విజేందర్, బూరుగుల దేవరాజ్, గంగుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.







# నేరస్తులు పోలీసుల నుండి తప్పించుకోలేరు..?..

**పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు.**

*శాయంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:*

తప్పులు చేసే నేరస్తులు ఎవరైనా, పోలీసుల నుండి తప్పించుకోవాలనుకోవడం ఒక భ్రమ అని పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు అన్నారు. శాయంపేట పోలీస్ స్టేషన్ సీఐ చాంబర్లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శాయంపేట మండలంలో యువకులు, రౌడీ షీటర్లు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన, కారణాలు లేకుండా వ్యక్తులపై దుర్భాషలాడిన, క్షణికావేశంతో దాడులకు పాల్పడద్దని అన్నారు. దాడులకి పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైనా సమస్యలు ఏర్పడితే, గొడవలకు పాల్పడకుండా, పోలీసులని ఆశ్రయించాలని తెలిపారు. మండలంలో యువకులు ఎలాంటి అల్లర్లకు పాల్పడద్దని, యువతకి మంచి భవిష్యత్తు ఉందని, ఉన్నతమైన ఆశయాల కోసం, ఒక లక్ష్యం ఎంచుకుని యువత ఎదగాలని సీఐ కోరారు.



# రాయపర్తి మండలంలోని రావుల తండాలో దుర్గమ్మ తల్లి పండుగ

## పండుగ లో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు.

*రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 18*

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని రావుల తండా గ్రామంలో దుర్గమ్మ తల్లి పండుగ భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర సందర్భంలో పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.భక్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చనలు చేసి, గ్రామ ప్రజలతో కలిసి పండుగలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ. దుర్గమ్మ తల్లి అనుగ్రహం మన అందరికీ లభించాలని కోరుకుంటున్నాను. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు మన సంస్కృతి సంప్రదాయాలను మరింత గొప్పగా నిలబెడతాయి. దేవతామూర్తుల పూజల ద్వారా మన మనోశాంతి పెరుగుతుంది, కుటుంబాలలో ఐక్యత, ఆనందం ఏర్పడుతుంది. గ్రామ అభివృద్ధికి మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. భక్తి, భవితవ్యాన్ని కలిసి నడిపించగలిగితేనే గ్రామాలు సుసంపన్నంగా మారతాయి అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. వారు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు.ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, సీనియర్ నాయకులు, గ్రామ నాయకులు, స్థానిక ప్రజలు, మహిళా సంఘాలు, భక్తులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి

మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం

దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కోకిల మహేష్

**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం రెండవ విడత అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి నిధులు కేటాయించిందని ఎన్నికల నోటిఫికేషన్ వలన ఆగిపోయిన నల్లగొండ నియోజకవర్గంలోని 1050 మంది దళిత లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కోకిల మహేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు నల్లగొండ అంబేద్కర్ భవనంలో దళిత బంధు సాధన కమిటీ ఉమ్మడి జిల్లా బాధితుల సమావేశం బదుపుల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళిత బంధు నిధులు విడుదలై నేటికీ దళిత లబ్ధిదారులకు అందించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో హుజూరాబాద్ మధిర నియోజకవర్గాల్లో రెండవ విడత దళిత బంధు అమలు చేసి నల్లగొండ జిల్లాలో అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా దళితుల రాతలు మారలేదని దళితుల పేర మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులతో పెద్ద ఎత్తున పోరాడుతామని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో మంత్రులకు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. అయినప్పటికీ స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకారంగా అంబేద్కర్ అభయ హస్తం పేరా 12 లక్షల రూపాయల పథకం ఏమైందని ప్రశ్నించారు. దళితుల కోసం ప్రకటించిన పథకాల అమలు చేయుటకు చిత్తశుద్ధి లేకపోవడం అన్యాయమని అన్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో లబ్ధిదారుల



ఎంపిక జరిగి ప్రొసీడింగ్స్ ఇచ్చి బ్యాంకులో అకౌంట్ లు ఓపెన్ చేసి కలెక్టర్ అకౌంట్లో నిధులు జమ చేసిన వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ నియోజక వర్గం శాలిగౌరారం సూర్యాపేట తుంగతుర్తి నకిరేకల్లు నియోజకవర్గాలలో మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. అవసరమైతే హైకోర్టులు మెట్లు ఎక్కనున్నట్లు తెలిపారు. నిరుపేద దళితులకు ఆశజూపి ఎన్నికల్లో లబ్ధి పొంది నేడు దళితుల పథకాలు అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. దళితులంతా ఏకమై తగిన సమయంలో పాలకులకు బుద్ధి చెబుతారని తెలియాశారు. దళిత బంధ్ సాధన కొరకు దఫ దఫాలుగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు అంబేద్కర్ భవన కన్వీనర్ బొర్ర సుధాకర్ దళిత బంధు సాధన కమిటీ నాయకులు కందుల లక్ష్మయ్య, అవుట రవీందర్ నాయకులు ఖతర్నాక్, ఆదిమల్ల లింగయ్య, అవుట రవీందర్, పేర్ల అశోక్, పెరిక యాదయ్య, ఈర్ల ప్రసాద్, కందుల రమేష్, కొప్పోలు విమలమ్మ, దర్శనం రాంబాబు, ఆరె కంటి నరసింహా, పేరపాక నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనగర్ పాఠశాలలో పోలీస్ ఉద్యోగి దాతృత్వం

విద్యార్థులకు మెటీరియల్ అందజేత



**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని శ్రీనగర్ పాఠశాలలో అదే గ్రామానికి చెందిన ఓ పోలీసు ఉద్యోగి ధూపాటి సతీష్ విద్యార్థులకు తన వంతు సహకారాన్ని అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ కోరగానే ఆయన స్పందించి ముందుకు వచ్చి విద్యార్థులకు కావలసిన నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్ళు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. విద్యా సంవత్సరానికి విద్యార్థులకు డిజిటల్ విద్యన బోధన చేస్తామని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసు తెలుపగానే పాఠశాలకు డిజిటల్ టీవీ అందజేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ధూపాటి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని వారి అభ్యున్నతికి ప్రభుత్వ ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు తన పిల్లలను సైతం ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నానని ఆయన తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన తన వంతు సహాయాన్ని అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరిలో యూరియా అతిగా వినియోగించవద్దు

మండల వ్యవసాయ అధికారి శైలజ

**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం రామానుజపుర్ గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం లో భాగంగా వరి లో వెదజల్లే పద్ధతి పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. వ్యవసాయశాఖ ద్వారా ఇన్పుట్స్ రైతులకు పి ఎస్ బి, సూడోమోనాస్ సబ్సిడీపై పంపిణీ చేశామని మండల వ్యవసాయ అధికారి యం.శైలజ తెలిపారు. ఇటీవల కాలంలో వరిసాగు ఖర్చు బాగా పెరిగింది. కూలీలపై ఖర్చు పెరగడం, కూలీలు సకాలంలో లభ్యం కావడం కష్టంగా మారింది. తరుచుగా వచ్చే వర్షాభావ పరిస్థితుల వలన సకాలంలో వరి నాట్లు వేయలేకపోతున్నారు. కొన్ని పరిస్థితులలో సకాలంలో నీరందక ముదురు నారు నాటుట లేదా నారు దెబ్బతినడం వల్ల నాట్లు సకాలంలో పడక దిగుబడులు తగ్గడం గమనిస్తున్నాం. ఇలాంటి పరిస్థితులలో సాగు ఖర్చు తగ్గించుకొని, కూలీల సమస్యను అధిగమించడానికి ప్రత్యామ్నాయ పద్ధతిఈ సాగు వలన కలుగు ఉపయోగములు విత్తనం ఎకరానికి 1015 కిలోలు ఆదా అవుతుంది. పంట 710 రోజుల ముందుగా కోతకు వస్తుంది. నారు పెంపకం, నారు పీకడం, నాట్లు వేసే పని ఉండదు కాబట్టి సాగు



ఖర్చు ఎకరానికి రూ.3500/ నుండి రూ.4500/ వరకు తగ్గుతుంది. మొక్కల సాంద్రత సరిపడా వుండటం వలన దిగుబడి 1015 శాతం వరకు పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చు. కూలీల కొరతను అధిగమించవచ్చు. కూలీలపై ఆధారపడడం తగ్గుతుంది. పంట తొలిదశలో నీరు నిలగట్టక ఆరుతడిగా సాగుచేయడం వలన కలుపు సమస్య ఎక్కువ ఉంటుంది. అందువల్ల ఈ పద్ధతిలో కలుపు మందును తప్పనిసరిగా వాడాలి. ఒక ఎకరాకు ప్రెటిలాక్లోర్ 600 మి.లీ.లు లేదా పైరజో సల్ఫ్యూరాన్ ఇథైల్ 80 గ్రా. మందును 25 కిలోల పొడి ఇసుకలో కలిపి విత్తిన 35 రోజుల మధ్య (మొలకలు పచ్చగా తిరిగిన తర్వాత) పొలంలో పలుచగా నీరు పెట్టి కలుపు మందును చల్లాలి. ఈ తర్వాత పొలంలోని నీటిని తీసివేయకుండా జాగ్రత్త పడాలి. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి సునీల్ కుమార్, దేవేందర్, స్వారగం, రవీందర్, కుమార్ , రాజు పాల్గొన్నారు.

## మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

భూపాలపల్లి డీఈఈ వెంకటేశం

**వెంకటాపూర్, ప్రభాతవార్త:** పంటలు పండించే రైతులు మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని భూపాలపల్లి డిఈఈ వెంకటేశం అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యం లో రైతు పొలం బాట కార్యక్రమం నిర్వహించగా ఈ సందర్భంగా డిఈఈ వెంకటేశం మాట్లాడుతూ.. రైతులు విద్యుత్తు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సూచనలు చేశారు. రేష్ దుర్గాసిటర్లు అమర్చు కోవడం వలన ఎక్కువ కాలం పాడవకుండా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్ వోల్టేజ్ హెచ్చుతగ్గులను నివారిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు ఏడిఈ వేణుగోపాల్, వెంకటాపూర్ ఏఈ రమేష్, ఏఎల్ఎం లు కృష్ణాకర్, రమేష్, సురేష్, రైతులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## పాఠశాల నిర్వహణపై అసంతృప్తి

పాపయ్యపల్లి పాఠశాలను తనిఖీ చేసిన తహసిల్దార్

ప్రధానోపాధ్యాయుడి పై ఉన్నతాధికారులకు పిర్యాదు



**వెంకటాపూర్, ప్రభాతవార్త:** మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం వెంకటాపూర్ తహ సిల్దార్ గిరిబాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్యాం ఉన్నతాధి కారుల అనుమతి లేకుండా పాఠశాలకి గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా స్టాక్ రిజిస్టర్ నెల రోజుల నుండి అప్ డేట్ చేయలేదని పేర్కొన్నారు. రోజు వారి మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, భోజనంలోకి వారానికి మూడు రోజులు గుడ్లు పెట్టాల్సి ఉంటే ఒక్క రోజు మాత్రమే గుడ్డు పెడుతున్నారని అన్నారు. రిజిస్టర్ లోని విద్యార్థుల హాజరు పట్టిక సరిగా నమోదు చేయడం లేదని, పాఠశాల యందు మూత్రశాలలు సైతం పరి శుభ్రంగా ఉంచడం లేదని తెలిపారు. ఈ నివేదికను జిల్లా ఉన్నతాధి కారులకు పంపడం జరిగిందని తహసిల్దార్ పేర్కొన్నారు.

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా క్లెయిమ్ అందజేత

వెంకటాపూర్, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన ఐలి రవిందర్ ఇటీవలే అనారోగ్యంతో మరణించ డంతో, వారు శ్రీరామ్ లైఫ్ ఇన్సూ రెన్స్ నందు నాలుగు సంవత్సరాల క్రితం రూ.51,000 వార్షిక ప్రీమియంతో పాలసీ తీసు కున్నారు. ఆ పాలసీకి సంబంధించిన క్లెయిమ్ వారి నామినీ అయిన మురళీ కృష్ణ కి రూ.7,60,000 క్లెయిమ్ మొత్తాన్ని చెక్కు ద్వారా అందించారు.



ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. త్వరితగతిన క్లెయిమ్ ఇచ్చినందుకు శ్రీరామ్ ఇన్సూ రెన్స్ సిబ్బందిలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సంపేట ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు మాట్లాడుతూ.. బీమా అనేది కుటుంబ ఆర్థిక మిత్రుడు అని, ప్రతి ఒక్కరు విధిగా బీమా చేసుకోవాలని, ఐఆర్డీఏ 2047100శాతం బీమా భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో బీమా ఉద్యోగులు, ఏజెంట్స్ సైనికునివలె పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు గాజు శివాజీ, డివో రాజుకుమార్, మహేందర్, రమేష్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రత్యక్ష బోధన తూనికలు కొలతలలో అవగాహన కల్పన

**ములుగు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో లక్ష్మీదేవి పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష బోధన చేస్తున్నారు. పాఠ్యాంశంలో ఉన్న పాఠాలకు అనుగుణంగా వారు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు తూనికలు కొలతల పై పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి ఆధ్వర్యంలో గ్రామంలోని శివకుమార్ కిరాణం షాపుకు విద్యార్థులను తీసుకెళ్లి వారికి బోధన చేశారు. ద్రవ పదార్థాలు, ఘన పదార్థాల తూకాలు, కొలతలు పై విద్యార్థులకు బోధన చేశారు. అలాగే కిలో అరకిలో పావు కిలో, లీటరు అర లీటరు పావు లీటరు, కిలోమీటర్లు మీటరు సెంటీమీటర్ల పై విద్యార్థులకు బోధన చేసి విజ్ఞానం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పెండ్యాల నలేంద్రం, ఉపాధ్యాయులు సాంబయ్య, రాజరాజేశ్వరి కిరాణం షాప్ యజమాని కటకం శివకుమార్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డి విస్తృత ప్రచారం



*ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*
వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబంధించి ఏటూరునాగారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వినుకోళ్ల చక్రవర్తి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా భారతీయ జనతా పార్టీ అదిలాబాద్ ఎంపీ గోడే నగేష్, బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్నోత్త రెడ్డి పాల్గొని ఎమ్మెల్సీ ఎన్నికలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా అదిలాబాద్ ఎంపీ గోడే నగేష్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ వరంగల్, నల్గొండ, ఖమ్మం అభ్యర్థిగా పులి సరోత్తం రెడ్డి గారికి బిజెపి అభ్యర్థిగా అవకాశం కల్పించింది, సరోత్తం రెడ్డి ఉపాధ్యాయుల సమస్యలపై చాలా కాలంగా పోరాటం చేశారు. ఉపాధ్యాయుల ఎదు ర్కొంటున్న సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తి పులి సరోత్తం రెడ్డి. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా బిఆర్ఎస్ పార్టీ ఉంది కానీ, బిఆర్ఎస్ పార్టీ అధికారం లో ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు ఏమి చేయలేదు అదేవిధంగా ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నో హామీలు ఇచ్చి కూడా ఏమి చేయలేని పరిస్థితిలో ఉంది. కాబట్టి ఏ అభ్యర్థి గెలిచినా కూడా ప్రభుత్వాలకు వంత పాడేవారే కానీ, బిజెపి అభ్యర్థి ఉపాధ్యాయుల ఎదుర్కొంటున్న సమస్య లపై పోరాటం చేసి కేంద్రప్రభుత్వం ద్వారా సమస్యల అమలు అయ్యేందుకు కృషి చేస్తారని, కాబట్టి మేధావులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ ఉద్యోగులు, లెక్చరర్స్ ఆలోచించి మీ ఓటును రాబోవు 27 వ తేదీ న మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను చట్టసభలో మీ గొంతుకై పెద్దన్న పాత్ర పోషించి గళం లేవనెత్తగలుగుతారు, ప్రస్తుతం ఉన్న సమస్యలపై మాట్లాడగలుగుతారు. కాబట్టి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరోత్తం గెలిపించుకునే బాధ్యత మనందరి మీద ఉందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి మాట్లాడుతూ ఏటూరునాగారం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే ప్రతి సమస్య పట్ల పనిచేసే వ్యక్తికి పట్టం కట్టాలని, ఉపాధ్యాయులు, మేధావులు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక గెలిపిస్తే ఉద్యోగుల సమస్యలకు నేను ఎప్పటికప్పుడు మీ వెంటే ఉండి ప్రతి సమస్యపై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల బుచ్చయ్య, సురేందర్, పోడెం రవీందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ గద్దల హరిబాబు, కన్నాయిగూడెం మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క, పానుగంటి సంగీత, మండల ప్రధాన కార్య దర్శిలు కర్ణ సంపత్, గద్దల ప్రణయ్, యువ మోర్చా మండల అధ్యక్షులు పేయ్యల రాకేష్, కన్నాయి గూడెం యువ మోర్చా మండల అధ్యక్షులు జనగం ఆనంద్, కిషన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలకపల్లి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు లోటపెట్టల అజిత్, ఎర్రెల్ల ఎల్లయ్య, మండల కార్యదర్శి నరాల రవి, బొల్లె శ్రీనివాస్, అటికె నాగేశ్వరరావు, దుర్గం శ్రావణ్ కుమార్, టిపియూఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలి : ఏ ఎం ఓ మల్లారెడ్డి.

*..వాజేడు ప్రభాత వార్త*



ఉపాధ్యాయులు సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని ములుగు జిల్లా విద్యాశాఖ ఏ ఎం ఓ మల్లారెడ్డి గారు అన్నారు. వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఇంటర్ ఆక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ట్రైనింగ్ లో పాల్గొన్న మల్లారెడ్డి ఐదు మండలాల (వాజేడు వెంకటాపురం కన్నాయిగూడెం ఏటూరు నాగారం మంగపేట) ఉపాధ్యాయులకు సూచనలు అందజేశారు. రానున్న కాలమంతా ఇంటర్నెట్ అనుసంధానంగా జరుగుతుందని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు శిక్షణ కేంద్రంలో ఇచ్చే సూచనలు పాఠశాలలో పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు విద్యార్థులకు పాఠాలు చక్కగా అర్థమవుతాయని ఉపాధ్యాయులకు పనిభారం తగ్గుతుందని కాబట్టి ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఐ ఎఫ్ పి విద్యార్థులకు ఉపయోగకరం లీనివీ తేజావత్ వెంకటేశ్వరరావు ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానెల్ విద్యార్థులకు చాలా ఉపయోగకరమని వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు.ఈ సమావేశంలో ఇంటర్ యాక్ట్ ఫ్లాట్ ప్యానెల్ వినియోగం నిర్వహణ అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ఫ్లాట్ ప్యానెల్ లో విద్యార్థులకు అభ్యసన సులభం అవుతుందని ఎంఈఓ అన్నారు. ఉపాధ్యాయులందరూ ఫ్లాట్ ప్యానెల్ నిర్వహణ గురించి తెలుసుకొని ఫ్లాట్ ప్యానెల్ ను సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులకు బోధన సులభం ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ఇంటరాక్టు ఫ్లాట్ ప్యానెల్ తో ఉపాధ్యాయులకు బోధన సులభం అవుతుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు. సమయం వృధా కాకుండా తక్కువ సమయంలో ఎక్కువ అంశాలను ఫ్లాట్ ప్యానెల్ ద్వారా విద్యార్థులకు అందించవచ్చు అని ఆనందరావు అన్నారు. ఫ్లాట్ ప్యానెల్ ద్వారా ఉపాధ్యాయులకు సమయం మిగులుతుందని ఈ అదనపు సమయాన్ని విద్యార్థుల అభివృద్ధికి ఉపయోగపడుతుంది అన్నారు. ఎటువంటి సందేహాలు లేకుండా ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్స్ ద్వారా పూర్తి సమాచారాన్ని పొందాలని ఆనందరావు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హిందీ రిసోర్స్ పర్సన్ లు పొరిక స్వరూప్ సింగ్ జాకీర్ అలీ లకావత్ బాలాజీ,బి.అశోక్,బి.రమేష్,యన్.సుజాత ఐదు మండలాలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## తెలంగాణలో మరోసారి కులగణన రీసర్వే

...కుల గణన సర్వేలో భాగంగా తప్పిపోయిన దరఖాస్తుదారులకు పొడిగించిన గడువు...

కుల గణన కు ఈనెల 28వ వరకు చివరి తేది తప్పిపోయిన అందరూ నమోదు చేసుకోవాలి...

చిటమట రఘు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు.



**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 18,** ప్రభాతవార్త :మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ, ఏటూరునాగారం మండల ప్రజలకు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి రీసర్వే చేపట్టనున్న రాష్ట్ర ప్రభుత్వం, తప్పిపోయిన ప్రతి ఒక్క కుటుంబం సర్వే చేపట్టుకోవాలి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించి గొప్ప నిర్ణయం తీసుకుంది. ఈ సర్వే ద్వారా కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే చేపట్టింది, కుల గణన సర్వేలో తప్పిపోయినటువంటి కుటుంబ సభ్యులకు కూడ మళ్లీ రీసర్వే చేపట్టడం జరుగుతుంది, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 28 వరకు తేదీని పొడగించి వెసులుబాటు కల్పించింది, ఉపాధి కోసం వివిధ పనుల కోసమని పట్టణాలు చేరిన గ్రామస్తులు కూడా ఆన్లైన్ ద్వారా కూడా సర్వే చేసుకోవచ్చు లేదంటే స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. అదేవిధంగా అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉన్నారు, కులగణన సర్వే ద్వారా ప్రతి ఒక్క కుటుంబానికి ఆర్థిక లబ్ధి చేకూరాలని ప్రభుత్వం గొప్ప నిర్ణయం తీసుకుందని అన్నారు. తప్పిపోయినటువంటి ప్రతి ఒక్కరు నమోదు చేసుకుని సర్వేను విజయవంతం చేయాలని తెలిపారు.

## ఆధునిక సాంకేతికతను సద్వినియోగ పరుచుకోవాలి

విద్యార్థిని విద్యార్థులకు నిరంతరం నూతన విజ్ఞానం అందించాలి.

క్వాలిటీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి

**గోవిందరావుపేట ప్రభాతవార్త** విద్యార్థిని విద్యార్థులకు నిరంతరం నూతన విజ్ఞానం అందించాలని,ఉపాధ్యాయులు విద్యా బోధన ప్రక్రియలో భాగంగా ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించి విద్యార్థులను సమకాలీన ప్రపంచంలో పోటీకి ధీటుగా తీర్చిదిద్దాలని ములుగు జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా చల్వాయి ఉన్నత పాఠశాలలో హిందీ పాఠశాల సముదాయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నూతన విద్యా విధానం సాంకేతికతకు పెద్దపీట వేస్తోందని ఉపాధ్యాయులంతా ఇట్టి విషయాన్ని దృష్టియందుంచుకొని కొని దృశ్య శ్రవణం మాధ్యమాల సహాయంతో పిల్లలకు ఎప్పటికప్పుడు నూతన విజ్ఞానం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల విద్యాశాఖ అధికారి దివాకర్ తో పాటు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి,రాష్ట్ర రిసోర్స్ గ్రూప్ సభ్యులు షేక్ హాజీ నూరానీ, జిల్లా రిసోర్స్ పర్సన్ పాద్య రవి మండల రిసోర్స్ పర్సన్ శ్రీనివాసరావు ఉపాధ్యా యులు పాల్గొన్నారు

# కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 100 పడకల సౌకర్యం కల్పించాలి

..కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అవసరమైన వైద్య సిబ్బందిని, పరికరాలను ఏర్పాటు చేయాలి .

ఆసుపత్రి ఆవరణంలో వెయిటింగ్ హాల్ నిర్మించాలి.

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

భద్రాచలం నియోజకవర్గం అదనపు ఇంచార్జ్ తడికల శివకుమార్



**వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:** వెంకటాపురం మండలంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వం మంగళవారం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు భద్రాచల నియోజకవర్గ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలోని సిహెచ్ సి సెంటర్ లో అనేక సమస్యలు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కారం చేయాలని అన్నారు. ఆసుపత్రిలో పిల్లల డాక్టర్ లేక సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోవాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డయాలసిస్ సెంటర్, గైనకాలజిస్ట్ డాక్టర్, అనస్థీషియా వైద్యులు లేరని తెలిపారు. వైద్యం సిబ్బంది కొరత కారణంగా నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు. అంతే కాకుండా హాస్పటల్లో ఉన్న బెడ్లని రిపేర్ చేయాలని బెడ్ షీట్లు పిల్లో లు కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. అదనపు స్వీపర్సు, ఎంఎన్ఓ, సెక్యూరిటీ గార్డు అదనపు ల్యాబ్ టెక్నీషియన్స్ కూడా ఇక్కడ అవసరం ఉందని పేర్కొన్నారు. తక్షణమే సీహెచ్ సి ఆసుపత్రికి కావలసినటువంటి సిబ్బందిని పరికరాలని ప్రభుత్వం నియమించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ప్రజలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు, వెంకటాపురం మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి, వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్, పార్టీ సీనియర్ నాయకులు సువ్వ వెంకటేష్, ఎన్నమల్ల నారాయణ మూర్తి, తాటి సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ తనిఖీ

**వెంకటాపూర్, ప్రభాతవార్త:** ఈనెల 27న ఎమ్మెల్సీ టీచర్స్ ఎన్నికల సందర్భంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వెంకటాపూర్ తహసిల్దార్ మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బి గిరిబాబు లు సందర్శించి పలు విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫ్రెండ్లీ పోలీస్ గురించి ఆరా తీశారు. అనంతరం పెండింగ్ ఎఫ్ఐఆర్ లు, సిసి కెమెరాలు పని చేసే విధానం, పెట్రోలింగ్, పెట్రోలింగ్ రిజిస్ట్రేషన్ లను తనిఖీ చేశారు. రౌడీ షిటర్స్, బైండో వర్స్, సున్నితమైన గ్రామాలను గుర్తించడం వంటి మొదలైన విషయాలపై ఎస్సైకి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్, ఫ్రెండ్లీ పోలీసింగ్, డైలీ డ్యూటీ రిజిస్టర్ లు అన్ని సక్రమంగా ఆమలు చేస్తున్నందున ఎస్సై సతీష్ ని వారు అభినందించారు.

## సబ్‌జైలును సందర్శించిన డా.సౌమ్య మిశ్రా ఐపీఎస్

*జనగామ టౌన్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

జనగామ సబ్‌జైలును డైరెక్టర్ జనరల్ ఆఫ్ తెలంగాణ ప్రిజన్స్ అండ్ కరక్షనల్ సర్వీసెస్ గౌరవ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ మంగళవారం



సందర్శించారు.జైలుపర్యటనలో భాగంగా ఖైదీల యోగక్షేమాలు, న్యాయపరమైన సమస్యలని అడిగి తెలుసుకున్నారు.ఖైదీలకు సరైనా వసతులు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. జైలు యొక్క సెక్యూరిటీని పరిశీలించారు.ఎల్లవేళల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భనలో డీఐజి, ప్రిజన్స్ వరంగల్ రేంజ్ సంపత్, డీసిపి జనగామ జిల్లా రాజమహేంద్ర నాయక్, జైలర్ రామకృష్ణ, జనగామ సిఐ దామోదర్‌రెడ్డి, సబ్‌జైలు సూపరింటెంటెంట్ పి.కృష్ణకాంత్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ ఆన్‌లైన్ టాలెంట్ పరీక్ష

*జనగామ రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

జనగామ జిల్లాకేంద్రంలోని శామీర్‌పేటలోని జడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్రస్థాయి ఫిజికల్ సైన్స్ ఆన్లైన్ టాలెంట్ పరీక్ష ఎఫ్‌పీఎస్‌టీ జనగామ జిల్లా అధ్యక్షులు డి.గోపాలకృష్ణ అధ్యక్ష తన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి ఎం.రమేష్,



గౌరవ అతిథులుగా భోజన్న, ఏఎంఓ బి.శ్రీనివాస్, ఎస్‌ఓ పి.రమేష్, అతిథిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.చలపతిరెడ్డి, పీజీహెచ్ఎం స్వర్గం ప్రకాశం పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నుండి ఎంపికైన ముగ్గురు విద్యార్థులు ఏడునూతుల జడ్పీహెచ్ఎస్ నుంచి ఎస్‌కె.అబ్బాస్, లింగాలఘణపురం టీజీఎంఎస్ నుంచి సిహెచ్.సంధ్యన, కొడకండ్ల జూనియర్ కాలేజీ జీటీఆర్ఎస్ నుంచి నాగవైష్ణవి విద్యార్థులు పాల్గొన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 40మార్కులకు ఆన్లైన్‌లో వెబ్‌నిఘాలో పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌పీఎస్‌టీ జిల్లా కార్యదర్శి బందోజు శ్రీనివాసచారి, బాధ్యులు ఆంజనేయచారి, నీరజ, గైడ్‌టీచర్‌లు కమల్‌కుమార్, కృష్ణ వేణి, బి.సుస్మిత పాల్గొన్నారు.

## మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కావ్యశ్రీరెడ్డి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన పిన్నింటికావ్యశ్రీరెడ్డి తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా ఆర్డర్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా పిన్నింటికావ్యశ్రీ రెడ్డి మాట్లాడుతూ ఈ పదవి రావడానికి సహకరించిన స్టేట్ కోఆర్డినేటర్ నీలం పద్మ, జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇంద్ర లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానికఎన్నికల్లో పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తామన్నారు. మహిళల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ నియమాకానికి సహకరించిన జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మురి ప్రతాపరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*తరిగొప్పుల, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

అవసరాల నిమిత్తం తీసుకున్న అప్పు తీర్చలేక మనస్థాపానికి గురైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సోలిపురం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ జి.శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం సోలిపురం గ్రామానికి చెందిన పాండ్యాల బుచ్చయ్య(52) అనే వ్యక్తి వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఇద్దరు కూతుర్ల వివాహానికై దాదాపు 10లక్షల రూపాయల అప్పు తీసుకున్నాడు. అది ఎలా తీర్చాలో అర్థంకాక మనోవేదనకు గురైన బుచ్చయ్య వ్యవసాయ పొలంవద్దకు వెళ్లి గడ్డిమందు సేవించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. అపస్మారక స్థితిలో ఉన్న బుచ్చయ్యను జనగామ ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించిన కూడా విషమించడంతో సోమవారం రాత్రి మరణించాడని, మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పులిసరోత్తం రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

*నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు



ఈటల రాజేందర్ పాల్గొని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ పులి సరోత్తంరెడ్డి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మూడున్నర దశాబ్ధాలకు పైగా అనుభవమున్న వారని, ఆది నుండి ఉపాధ్యాయుల సమస్యల గురించి గళం ఎత్తుతూనే ఉన్నారని, జీవో 317వలన ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని సమస్యల పరిష్కారానికి పోరాడిన వారిలో సరోత్తంరెడ్డి ముఖ్యలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంటి రవికుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, పరకాల కాంటెస్ట్ అభ్యర్థి కాళిప్రసాద్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నరసింహరాములు, గుగులోతు స్వరూప, బైరి మురళీకృష్ణ, మల్లాడి తిరుపతిరెడ్డి, రాంబాబు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్; మండల అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు స్టేషనరి పంపిణి

*నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని స్థానిక జడ్పి ఉన్నత పాఠశాల నెక్కొండ నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, స్టేషనరీని మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఏఈ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్‌కు చెందిన చల్లా రఘోత్తంరెడ్డి పంపిణి చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ నేను ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థిని చిన్నతనం నుండే పిల్లలు చదువు పట్ల మక్కువ పెంచుకొని కష్టపడి చదువుకొని మీరు ఉన్నతంగా ఎదగాలని సూచించారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరు భాగా చదివి మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు, చదువు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామానికి చెందిన నేతుల సారంగం, వనం ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్, నోడల్ ఆఫీసర్ రవికుమార్, ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, రేణుక, సునీల్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్‌నాయక్, జడ్పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మీర్‌ఇక్బాల్‌ఖాన్, శ్రీదేవి, రమేష్, లక్ష్మణ్, వినయ్‌కుమార్, సురేందర్‌రెడ్డి, పూర్ణిమ, వెంకటేశ్వర్లు, నర్సయ్య, కతిజుల్ కుబ్రా, ఐలయ్య, రంజిత్‌కుమార్, ప్రశాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.



## సైనిక్ పాఠశాల విద్యార్థి అదృశ్యం

*ఖానాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

మండలంలోని అశోక్‌నగర్ సైనిక్ పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సాయివర్ధన్(17) అనే విద్యార్థి తన తోటి విద్యార్థులతో ఈ నెల 16వ తేదిన గొడవ పెట్టుకొని 17వ తేదిన ఉదయం 6గంటల సమయంలో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడని విద్యార్థి తండ్రి వజ్జ నారాయణ పోలీసులకు ఫిర్యాదు అందించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. బాదిత తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విద్యార్థి స్కూల్ నుండి వెళ్లినప్పుడు వైట్ టీషర్ట్ లోచర్ ధరించి ఉన్నాడని సమాచారం తెలిసిన వారు 8712685234, 8712585025లకు సమాచారం అందించాలని తెలిపారు.

## తల్లిదండ్రుల చెంతకు శిశువును చేర్చిన అధికారులు

*చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*

మండలంలోని బాబునగర్ గ్రామంలో ఇటీవల ఆడశిశువు విక్రయించారన్న ఆరోపణల నేపథ్యంలో మంగళవారం చైల్డ్ వెల్ఫేర్ అధికారులు తల్లిదండ్రుల చెంతకు శిశువును చేర్చారు. జిల్లా చైల్డ్ వెల్ఫేర్



కమిటీ చైర్‌పర్సన్ వసుధ మాట్లాడుతూ గ్రామానికి చెందిన బానోతు అనిత- రవి దంపతుల 15 రోజుల ఆడ శిశువు వారి వద్ద లేకపోవడంతో ఎవరికో విక్రయించారనే ప్రచారం జరిగిందన్నారు. గ్రామస్తులు, కులుంబ సభ్యులతో విచారణ చేపట్టగా అతని సోదరి పద్మ ఇంట్లో ఆడ శిశువు ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. దీంతో పద్మ వద్ద నుంచి శిశువును తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీవో శ్రీదేవి, పీవో రాజు, ఎన్‌సిపివో సురేష్, సీడబ్ల్యూసి సభ్యులు మధు, సుజాత, సాహెద, రమలీల, స్వామి, మేఘ్యానాయక్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## వంగర గురుకులంలో కలెక్టర్ బస

### అసంపూర్తి పనులు పూర్తి చేయాలని ఆదేశం

**సౌకర్యాలపై పరిశీలన   పీఎం శ్రీ పథకం వినియోగించాలని సూచన**

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

వంగర పివి రంగారావు మెమోరియల్ బాలికల గురుకుల పాఠశాలలో హనుమకొండ కలెక్టర్ ప్రావిణ్య బస చేశారు. మంగళవారం రోజున మాజీ ప్రధానిపీవీ స్వగ్రామ వంగర లోని బాలికల గురుకుల పాఠశాల పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ పాఠశాలలోని తరగతుల గదులను, డార్మెటరీ, టాయిలెట్, కిచెన్, స్టోర్ రూమ్, తో పాటు అన్ని సౌకర్యాలను పరిశీలించడం జరిగిందని పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న కాంపౌండ్ వాల్, కిటికీల మెస్ డోర్స్, తో పాటు పెండింగ్ పనులన్నీ పది రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. హాస్టల్స్ లో మెన్యు ప్రకారమే విద్యార్థులకు ఆహార పదార్థాలు అందే విధానంలో పరిశీలిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పీఎం శ్రీ పథకం కింద 18 పాఠశాలలు ఉన్నాయని వాటిలో వంగర బాలికలగురుకులం పాఠశాల ఉందని ఈ పథకం కింద అన్ని పాఠశాలలకు రెండు కోట్ల 25 లక్షల నిధులు ఉన్నాయని పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అదనపు సౌకర్యాలపై వినియోగించాలని అన్నారు. ప్రతినెల నాలుగు పాఠశాలలను సౌకర్యాలపై పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ పాఠశాలలో బస చేసి సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటారని అన్నారు. పాఠశాలను సందర్శించేందుకు జిల్లా కమిటీని ఏర్పాటు చేశామని స్థానిక అధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి ఎమ్మార్వో ప్రవీణ్ ఎంపీడీవో వీరేశం ఎంఈఓ సునీత వంగర ఎస్సై దివ్య గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యాపకురాలు గ్రామపంచాయతీ కార్యదర్శి వినయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలి

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి బల్దియా ప్రధాన కార్యాలయంలో గల బయో గ్యాస్ ప్లాంట్ పరిశీలన....

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

తడి పొడి చెత్తను వేరు చేసి అందించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి గుండు సుధారాణి నగర వాసులను కోరారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల బయోగ్యాస్ ప్లాంట్ ను మేయర్ క్షేత్రస్థాయిలో సందర్శించి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రజలందరూ ప్రతిరోజూ తడి, పొడి చెత్తను వేరు చేసి కార్పొరేషన్ తరపున తమ నివాస ప్రాంతాలకు చెత్తసేకరణకు వచ్చే వాహనాలకు అందించాలని, నగర వాసులు చెత్తను వేరు చేసి అందించడం ద్వారా తడిచెత్తతో కంపోస్టు (ఎరువు) ను తయారు చేసి వచ్చిన కంపోస్టును కార్పొరేషన్ ఆవరణలో హార్టికల్చర్ విభాగం ద్వారా మొక్కల పెంపకానికి వాడుతున్నామని, కార్పొరేషన్ లో బయో గ్యాస్ ప్లాంట్ ద్వారా గ్యాస్ ను ఉత్పత్తి చేసి దాని నుండి వచ్చే విద్యుత్ ను ప్రతి రోజూ 2 గంటల పాటు వినియోగించడం జరుగుతుందని గుండు సుధారాణి అన్నారు. పొడిచెత్తను నగరంలోని డి ఆర్ సి సి కేంద్రాలకు, అక్కడ నుండి దేశం లోని వివిధ రీ సైక్లింగ్ కేంద్రాలకు పంపించడం జరుగుతుందని ఇట్టి శానిటేషన్ నిర్వహణలో ప్రజలందరు సహకరించి ప్రజల ఆరోగ్యాలతో పాటు పర్యావరణ కాలుష్యం నుండి కాపాడడంలో కార్పొరేషన్ కు సహకరించాలని తడి పొడి చెత్తను వేరు చేసి అందజేయడం వల్ల తడి చెత్తను కంపోస్టు గాను పొడి చెత్తను రీ సైక్లింగ్ కు పంపించడం ద్వారా డంప్ యార్డుకు చేరే చెత్త పరిమాణం గణనీయంగా తగ్గుతుందని తద్వారా పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని స్వచ్ఛ సర్వేక్షన్ లో నగర ప్రజలు ముందుండాలని మేయర్ గుండు సుధారాణి కోరారు.



# గ్రామాలలో తూ తూ మంత్రంగా పర్యటిస్తున్న ఎక్సైజ్ అధికారులు...

### పర్మెంట్ ర్నూ లో కనీస వసతులు కరువు.....

### బెల్టులు మంచిగా నడుస్తున్నా యా అంటూ అదికారులు యజమానులతో కితాబ్..

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల పరిధిలోని 20 గ్రామాలకు వివిధ గ్రామలలో దాదాపు 150 నుండి 200 వరకు బెల్టు షాపులు ఉండగా నడుపుకోవాడనికి ప్రభుత్వం ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదు కావున వైన్ షాప్ అధికారులు ఒక్క ఒక్క షాపు నుండి 10000 వెయ్యుల నుండి 20000 వెయ్యలవరకు వైన్స్ అధికారులు డిపాజిట్ చేసుకొని ఎమ్మార్పీ కంటే 20 రూపాయలు ఎక్కువ తీసుకొని గ్రామాలలో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసుకొని అమ్ముతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారు వారు లెక్కచెయ్యకుండా గ్రామాలు సరుకు పంప్పిస్తు ప్రొద్దున 4 గంటల నుండి రాత్రి 11 గంటలవరకు ఎదవిధిగా అమ్ముతూ జిరో మాల్ తో ప్రజాల ప్రాణాలతో చెలగాటం అడుచున్న క్రమములో గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు తూ తూ మంత్రంగా పర్యటించి బెల్టు షాపులను కలియుగ తిరిగి బెల్టు షాపులు మంచిగా నడుస్తున్నాయి అంటూ మద్యం షాపుల యజనులతో మృదువుగా మందలిస్తూ భాగా లాభాలు పొన్దుతున్నారా ఆదాయం వస్తుందా దానికి తోడు మద్యం షాపుల్లో ఆదాయం పొన్దడం కోసం ప్లాన్ చేసుకొండ్డి అని జిల్లా ఎక్సైజ్ అధికారులు బెల్టుషాపుల యజమానులతో మట్లాడి నమాటలు వింటే జోక్ వస్తుంది అని కొంతమంది షాపులో ఉన్న కస్టమర్లు తెలుపుతున్నారు ఈ లాంటి ఘటన గ్రామాల్లో చోటు చేసుకుంది. గ్రామాల్లో మంగళ వారం రోజున అసలు షాప్ లను విడిచిపెట్టి హోటళ్ళు ను కలియుగ తిరుగుతూ బెల్టు షాపులో కలియతిరిగి నియమ నిబంధనాలు పాటించాలని వేరే ఏరియా నుండి మద్యం బాటిళ్లు అమ్మకూడాదని కేవలం “సూర వైన్స్“లోనే తెచ్చుకొని అమ్ముకోవాలని ఉచిత సలహా ఇచ్చినట్లు కొందరు మద్యం ప్రియులు అన్నారు.బెల్టు షాపు ల్లో.మద్యం షాపులను అమ్మకూడదు అని చెప్పలిసింది పోయి ఈరోజు ఎక్సైజ్ అధికారులు ప్రొచ్ఛహించడం చట్ట విరుద్ధమని అన్నారు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం బెల్ట్ షాపులను ఎత్తివేయాలని గ్రామాలలో బెల్ట్ షాపులు ఉండకూడదని తెలిపినప్పటికీ ఎక్సైజ్ అధికారుల వ్యవహరించడం తీరును గ్రామాలలో ప్రజలు తప్పు పడుచున్నారు... ఎల్కతుర్తి వైన్స్ లో కనీస వసతులు కరువు..ఎక్సైజ్ అధికారులు కనిపించడం లేదా.... మండల కేంద్రంలో ఉన్న సుర వైన్స్ బాలాజీ వైన్స్ ఉన్నప్పటికీ సిండికేట్ గా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలను బే ఖథర్ చేస్తూ వైన్స్ అధికారులు ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరత్తిన్ నట్లు వ్యవహరించే తీరును మద్యం ప్రియులు సీరియస్ గా వ్యవహరిస్తున్న విషయాన్ని మీడియాకు తెలియజేశారు. పర్మనెంట్ రూమ్ ఏర్పాటు చేసినప్పటికీ పర్మనెంట్ రూంలో వాష్ రూమ్ లో దుర్వాసనతో కనీస వసతులు లేక సరైన పద్ధతులు లేక ఈగల తో దోమల తో వాసనతో నిండి ఉన్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు గ్రామాలలో పర్యటించి కాలయాపన చేస్తూ వైన్స్ అధికారుల పనితీరు ఎక్సైజ్ అధికారుల పనితీరును వ్యవహరించడంపై పాలన వ్యవస్థ ఎటు పోతుంది ఎమ్మార్పీ రేట్ కంటే అదనంగా అమ్మడం శాఖపారమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎక్సైజ్ అధికారులకు ఉన్నప్పటికీ బెల్ట్ షాప్ లపై అధికారులు ప్రోత్సహించడం వైన్ షాపుల యజమానుల తీరును ప్రోత్సహించడం పై మర్మమేమిటి అని ప్రజలు వైన్ షాపు అధికారుల .అప్కారి అధికారుల పై మీడియాకు వివరించారు......




# ఆడిట్ తోనే వివో లోపాలను గుర్తించవచ్చు

### వివో తప్పిదాలకు వివో ఏలు, ప్రతినిధులే బాధ్యులు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### ప్రతి రూపాయికి సరియైన ఆధారాలు చూపాలి.

### వర్ధన్నపేట ఏపిఎం వీర్ల వేణు సిబిఓ వెంకట్

*ఫిబ్రవరి 17 ప్రభాతవార్త వరంగల్ కలెక్టరేట్*

గ్రామైక్య సంఘాలలో నెలసరి జరిగే లావాదేవీలలో పొరపాట్లు జరిగితే వివో సహాయకులు(వివో ఏలు), వివో ప్రతినిధులే బాధ్యత వహించాలని డిఆర్డిఎ ఏపీఎం వీర్ల వేణు సి బి ఓ ఆడిటర్ వెంకట్ సూచించారు. మంగళవారం వర్ధన్నపేట మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో ఉప్పరపల్లి నల్లబెల్లి, కట్ర్యాల సంగేమ్ మండలంలోని వెంకటాపూర్ నల్లబెల్లి గ్రామాల గ్రామైక్య రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 2024 నుండి సెప్టెంబర్ 2024 వరకు జరిగిన లావాదేవీలను డిఆర్డిఒ కౌసల్యాదేవి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామైక్య సంఘాలను రికార్డులను తనిఖీ నిర్వహిస్తున్నామని తెలిపారు. సభ్య సంఘాల వసూలు చెల్లింపులకు సరియైన ఆధారాలు చూపాలని అన్నారు. అలాకాకుండా విధుల పట్ల అలసత్వం వహిస్తే సంబంధిత వివోఏలు వివో ప్రతినిధుల పై చర్యలు తప్పవని హెచ్చరించారు. గుర్తించిన లోపాలను పై అధికారులకు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ తనిఖీల్లో వారి వెంట సీసీలు గోలి కొమురయ్య, స్వామి స్త్రీ నిధి మేనేజర్ కపిల్ వర్ధన్నపేట, సంగేమ్ మండలాల వివోఏ లు, ప్రతినిధులు కట్ట రజిత భవాని వివో ఏలు బిర్రు దయాకర్, మంజుల బిక్షపతి రాము రాజా రాణి ఎమ్మెస్ అకౌంటెంట్ రేవతి సి ఓ మురళి తదితరులు పాల్గొన్నారు.






# గ్రామాల్లో దుమ్ము లేపుతున్న పెద్ద లారీలు.

### బిటాలు పారుతున్న ఇండ్లు రోడ్లు.

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండలము లోని దామెర గ్రామములో ఉరికి దగ్గరలో ఉన్న బోడగుట్ట నుండ్డి 10ల సంఖ్యలో పెద్ద పెద్ద లారిల ద్వారా కంకర లోడ్ తో వేలుచున్న క్రమములో రోడ్డు పక్కన ఉన్నటువంటి ఇండ్లు దెబ్బ తింటూ బి ట ా ల ు



వారుతున్నాయి..అదేవిధంగా బోడ గుట్టలో బ్లాస్టింగ్ తో రాళ్లు రైతుల భూముల్లో పడి పంట నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు క్రషర్ కు బొడగుట్ట ను మైనింగ్ అధికారులు నియమ నిబంధనలు పాటించకుండా లిస్ కు ఇవ్వడం ఇండ్ల మధ్య నుండి విచ్చలవిడిగా పెద్దపెద్ద వాహనాలను వెలుచు పెద్ద వాహనాలు పోవడం వలన ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ లారీల పై గ్రామ కార్యదర్శికి స్పెషల్ ఆఫీసర్లకు జిల్లా అధికారులకు పిటిషన్ ఇస్తామని రైతులు గ్రామస్థులు ఈ సంధర్బంగా మీడియాకు వివరించారు......

# ఎంసీఆర్ సీను విదేశీయుల సందర్శన

*భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:*

ముల్కనూర్ ఎం సి ఆర్ సి ని శ్రీలంక దేశస్తులు సందర్శించారు.



మంగళవారం రోజున నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి 21 వరకు వ్యవసారంగంలో బ్యాంకింగ్ పై సహకార సంఘాల పాత్ర పై అవగాహన కు వివిధ శ్రీలంక దేశ సహకార సంఘాలు అధికార ప్రతినిధులకు ఎం సి ఆర్ సి అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘం అభివృద్ధి, వ్యవసాయ రంగంలో రైతులకు అవగాహనపై రైతుల వివిధ రకాల ఆర్థిక అభివృద్ధి పై వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక దేశస్తులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# డ్రైన్ నిర్మాణానికి సహకరించండి

### బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తెలంగాణ కాలనీ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన.

*వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త*

వరంగల్ లోని తెలంగాణ కాలనీవాసుల డ్రైన్ నిర్మాణానికి కాలనీ వాసులు సహకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే కోరారు.గ్రేటర్ నగర పరిధిలోని 42 వ డివిజన్ తెలంగాణ కాలనీలో డ్రైన్ ఏర్పాటుకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల యొక్క సౌకర్యార్థం డ్రైన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం స్థానికుల తో పాటు సదరు యాజమాన్యం సహకరించాలని వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఇన్చార్జి సిపి రవీంద్ర రాడే కర్ ఈ ఈ శ్రీనివాస్ టి పి ఎస్ అనిల్ ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి.. మోడీగురించి మాట్లాడే అర్హత నీకెక్కడిదీ..!

### - రాహుల్‌గాంధీ కులం, మతం ఏమిటో..!!
### - రాష్ట్ర పాలన చూస్తే భయం వేస్తోంది
### - బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే. అరుణ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

మోడీ కులం గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి అసలు రాహుల్‌గాంధీ కులం, మతం ఏమిటో తెలుసుకో.... సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు మరిచి ప్రతీరోజూ ఏదో ఒక విషయమై పత్రికల్లో బ్యానర్ ఐటంకోసం మాట్లాడడం.. ఆ తరువాత ఏదో ఒక కొత్త అంశాన్ని లేవనెత్తడం ఆయనకు పరిపాటిగా మారిందని బీజేపీ మహబూబాబ్‌నగర్ ఎంపీ, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకె.అరుణ విమర్శించారు. జనగామ జిల్లా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్.రెడ్డి తండ్రి ఇటీవల మరణించగా మంగళవారం పట్టణంలోని గిర్నిగడ్డలోని వారి నివాసంలో కేవీఎల్ఎన్.రెడ్డిని అతడి కుటుంబ సభ్యులను డీకె.అరుణ పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న పాలన చూస్తే రోజురోజుకు భయం వేస్తుందన్నారు. కేవలం రోజూ పత్రికల్లో వచ్చే బ్యానర్ ఐటమ్స్‌కు పోటీపడుతున్నారు తప్ప ప్రజలకు ఇచ్చిన హామీల గురించి, రాష్ట్ర అభివృద్ధి గురుంచి చిత్తశుద్ధి లేదన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో ఉన్నాననే విషయం మరిచి ప్రతిపక్షంలోనే ఉన్నా అనుకొని ప్రధాని నరేంద్రమోడీ కులం గురించి మాట్లాడుతున్నారని, మోడీకులం గురించి మాట్లాడడానికి నీకు అర్హత ఎక్కడిదన్నారు. అసలు మీ రాహుల్ గాంధీ కులం, మతం ఏమిటో ముందు తెలుసుకోని చెప్పాలన్నారు. దేశంకోసం, ధర్మంకోసం, లక్ష్యంకోసం పనిచేస్తున్నటువంటి నాయకుడు నరేంద్రమోడీ అని, ముఖ్యమంత్రి స్థాయినుంచి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన మహానేత నరేంద్రమోడీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ఎక్కడినుంచి వచ్చారో తెలుసునని, నరేంద్రమోడీ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటో నీ బ్యాక్ గ్రౌండ్ ఏమిటో ప్రజలందరికీ తెలుసునన్నారు. ముఖ్యమంత్రి అని చెప్పుకోవడానికి ఆయనకే నమ్మకం కుదరడం లేదని, ముఖ్యమంత్రి అయినంకా నేను ఎవరినైనా ఏమైనా అనవచ్చునని అనుకుంటున్నారని, దీంతో ఎవరికీ ఎలాంటిఉపయోగం లేదన్నారు. తెలంగాణలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. గతంలో ఆంధ్రవారిని తిట్టి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాడని, కేసీఆర్‌ను తిట్టి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడు తప్ప ప్రజలకు దీంతో ఎలాంటి ఉపయోగం లేదన్నారు. రాష్ట్రంలో పత్తి కొనుగోలు సెంటర్‌లలో క్వింటాల్‌కు రూ.2వేలు కమిషన్‌లకు కొడుతున్నారని ఆరోపించారు. దీనికి ముఖ్యమంత్రి, మంత్రులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏం పరిపాలన జరుగుతుందో ప్రజలు గమనించాలని అన్నారు. కులగణనలో పాల్గొనని వారిని రాష్ట్రం నుంచి బహిష్కరిస్తా అంటున్న రేవంత్‌రెడ్డి ఆ హక్కు నీకు ఎక్కడిదన్నారు. తెలంగాణలో ఆయన ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే తెలంగాణ నుంచి ముఖ్యమంత్రినే ప్రజలు బహిష్కరిస్తారన్నారు. గతంలో కేసీఆర్ చేసిన కుటుంబ సర్వేను విమర్శించిన రేవంత్‌రెడ్డి అధికారంలో ఉంటే ఒకటి లేకుంటే మరొకటా అని ప్రశ్నించారు. మీరు చేసిన కులగణన అంతా తప్పుల తడకేనన్నారు. అధికారం ఉందికదా అని విర్రవీగితే ఎవరూకూడా చూస్తూ ఊరుకోరు అని, విర్రవీగిన కేసీఆర్‌నే ఫామ్ హౌస్‌కు పరిమితం చేశారని.. మీకు అదేగతి పడుతుందన్నారు. ఇక ఉపాధ్యాయులందరికి కూడా రాష్ట్రంలో జరగబోయే పరిపాలన గురించి తెలుసునని, ఇప్పుడున్న ప్రభుత్వం అందరికి హామీలు ఇచ్చి మరిచారని, శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి సరోత్తం రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు తెలిసిన వ్యక్తి, మృదు స్వభావి అయిన సరోత్తంరెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఎగ్జిక్యూటీవ్ సభ్యులు రాజ్‌వర్ధన్‌రెడ్డి, ఘటిక అజయ్, బాల్‌రెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, పవి.వెంకటనర్సింహారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రమేష్, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్.రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శోభనబోయిన శివరాజ్‌యాదవ్, జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.





# పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్‌పై సదస్సు

### - లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట వ్యతిరేకం
### - భ్రూణ హత్యలకు పాల్పడిన కఠినచర్యలు
### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవ్యతిరేకమని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పేర్కొన్నారు.మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో మహిళా, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల శాఖ (డీహెచ్‌ఈడబ్ల్యు), వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో, బేటీ పడావో పదేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ 1994పై ఐసీడీఎస్ సూపర్వైజర్‌లు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలకు ఓరియెంటేషన్ సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా మాట్లాడుతూ జిల్లాలో పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ -1994ను సరిగ్గా అమలు చేయాలన్నారు. పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ ప్రకారం భ్రూణహత్యలు చట్టరీత్యా నేరమన్నారు. ఈ చట్టప్రకారం లింగనిర్ధారణ పరీక్షలు చేసిన వారికి 3సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ చర్యలను ప్రోత్సహించిన వారికి, సహకరించిన వారికి ఐదేళ్ల జైలుశిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.. గ్రామ, మండల స్థాయిలో ప్రజలకు లింగ నిష్పత్తిపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా కూడా లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఆసుపత్రిలో, స్కానింగ్ సెంటర్లలో ఫ్లెక్సీలు, బోర్డులు ఏర్పాటు చేసి ఈచట్టంపై ప్రజలకు స్పష్టంగా తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు.అదేవిధంగా పీవోలు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓలు ప్రతి ఆసుపత్రిని, జిల్లాలోగల మొత్తం 21స్కానింగ్ సెంటర్లను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా ఈ చట్టాన్ని అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అంతకుముందు పీసీ అండ్ పీఎన్డీటీ యాక్ట్ 1994పై అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.అనంతరం జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వారు, భ్రూణ హత్యలు చేసే వారిగురించి ఫిర్యాదు చేయడానికి మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 181, అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098నంబరులో సంప్రదించాలని కలెక్టర్ కోరారు. అదే విధంగా సమాచారాన్ని సీల్డ్ కవర్ ద్వారా పోలీసు అధికారులకు, తమకు ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదుదారుడి పేరును బయటకు రానివ్వమని, ఎలాంటి భయాలకు గురికావొద్దని, ఈవిషయమై సమాచారం ఇచ్చిన వారికి రూ.10వేల నజరానా ఇస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీఎంహెచ్‌ఓ మల్లికార్జున్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శ్రీదేవి, మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ హెచ్. శారద, ప్రోగ్రామింగ్ అధికారి రవీందర్ గౌడ్, సీడీపీఓలు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.




## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# ప్రతీ విద్యార్థి టెన్ జీపీఏ సాధించాలి

### - అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

*జఫర్‌గడ్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

విద్యార్థులు 10వ తరగతిలో 10/10 సాధించి ప్రతిభ చూపాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు.మంగళవారం అదనపు కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో కలిసి జాఫర్‌గడ్ మండలకేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకులంను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ భోజనం చేశారు. భోజనంపై వారి అభిప్రాయాలను ఆడిగితెలుసుకున్నారు.



పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున శ్రద్ధగా చదువుకోవాలని సమయాన్ని వృథా చేయరాదని తెలిపారు. పరీక్షలు మన ప్రతిభను పట్టం కట్టేవని భయాందోళన తగదని భరోసా ఇచ్చారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే చెప్పాలన్నారు. విద్యపై ఆసక్తి పెంచు కోవాలన్నారు.ఉన్నత విద్యకు ఇప్పటి నుండే మార్గనిర్దేశనం చేసుకోవాలని, ప్రణాళికతో విద్యనభ్యసిస్తూ అనుకున్న లక్ష్యాయాలు సాధించాలన్నారు. సందేహాలుంటే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించు కోవాలన్నారు. అంతకుముందు వంటగదిని సందర్శించి గుడ్లు, కూరగా యలను పరిశీలిస్తూ, నాణ్యమైనవి తెప్పించాలన్నారు. వంటగదిని పరిశ ్భ్రంగా ఉంచాలని నిర్వాహకులకు సూచిస్తూ, అధికారులు నిరంతరం పర్య వేక్షించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్‌వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్, ఎంపీడీఓ, గురుకులం అధ్యాపకులు, పాల్గొన్నారు.

# వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

*చిల్పూర్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలకేంద్రంలో అత్యంత ప్రసిద్ధి గాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అర్చకులు మంగళవారం బంగారు పద్మాలతో అంగరంగ వైభవంగా వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజను నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమం ఈవో బి.లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించగా దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు పాల్గొని ప్రత్యేకపూజ నిర్వహించారు. అదేవిధంగా అన్నమనేని హనుమాన్ ప్రసాద్ అనూష, కుమారుడు ఆరూష్, జక్కన వెంకట్ సాయి కీర్తన పాల్గొ నగా, వివిధ గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శి ంచుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.



కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గనగోని రమేష్, జూనియర్ అసిస్టెంట్ న కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సావిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్దేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష

*బచ్చన్నపేట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల గురించి కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఆలయ చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కార్యనిర్వహణాధికారి చిందం వంశీ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంల మండల తహసీల్దార్ ఎన్.టి ప్రకాష్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్, నర్మేట సిఐ అబ్బయ్య, మండల విద్యుత్ అధికారులు ఏఈ రాజుకుమార్, హెల్త్ డిపార్ట్మెంట్ డాక్టర్ ఝాన్సీరెడ్డి, గ్రామపంచాయతీ సెక్రెటరీ రూప, ఆలయ ధర్మకర్తలు, నిమ్మ కరుణాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శివరాములు, రాములుగౌడ్, రాజయ్యగౌడ్, దేవస్థాన సిబ్బంది అర్చకులు గ్రామ ప్రజలు అందరూ కలిసి బ్రహ్మోత్సవాల గురించి చర్చించారు.

## పరీక్షలు సమీపిస్తున్నాయి... సమయాన్ని వృధాచేయొద్దు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున సమయాన్ని వృధా చేయవద్దని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్‌తేజ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా పరిశీలకుల బృందం మంగళవారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల నిర్మాణాత్మక



మూల్యాంకనాన్ని పరిశీలించారు. పాపయ్యపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో కొండా లక్ష్మణమూర్తి, నల్లతీగల యాకయ్యలు ఆయా సబ్జెక్టుల వారిగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన ఎంతో నష్టపోతారన్నారు. దీనిపై సంబంధిత ఉపాధ్యాయులు నిరంతరం ప్రర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు పలు అంశాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జయ, పరీక్షల విభాగం విద్యార్థి శ్రీరాం, సునిత తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో రుచిత అసోసియేట్స్ సౌజన్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. జాబ్ మేళాను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువతకు ఇది చక్కని అవకాశం అని ఈ జాబ్‌మేళా ద్వారా కంపెనీలలో ఉద్యోగాలు పొంది ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఈ జాబ్‌మేళాను యువత




ఉపయోగించుకోవాలని కోరారు. టిఎస్‌కేసి కోఆర్డినేటర్ ఎం.ఎంకే రహీముద్దీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు కంపెనీలను తీసుకురావడం గర్వకారణం అని ఇలాంటి జాబ్‌మేళా భవిష్యత్‌లో మరిన్ని చేకూరుస్తామని కావున విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. రుచిత అసోసియేట్స్ ప్లేస్మెంట్ ఆఫీసర్ జోసఫ్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని కంపెనీలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తీసుకురావడంలో తన వంతు కృషి చేస్తానని ప్రతి సంవత్సరం 300 నుంచి 400 మంది విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ప్లేస్మెంట్ సెల్ ఆఫీసర్ డా.ఎం.సోమయ్య మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో వివిధ కంపెనీల కోసం విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ అకాడమిక్ కోఆర్డినేటర్ డా.కందాల సత్యనారాయణ, డా.ఎం.రాంబాబు, డా. భద్రు, డా.రాజీరు, రజిత, డా.సంధ్య, మాధవి, గణేష్, దేవేందర్, శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వరుని బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నర్సంపేట మండలం ముత్తోజిపేట గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీకంఠమహేశ్వరుని బోనాల పండుగకు నిర్వహించారు. ఈ బోనాల పండుగకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముత్తోజిపేట గౌడ సంఘం బొట్టు పెద్ద మనిషి వేముల చిన్న సాంబయ్యగౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు మండ కుమార్, గౌడ



సంఘం ఉపాధ్యక్షులు దూపటి మల్లయ్యగౌడ్, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్‌గౌడ్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, కార్యదర్శి పోశాల రాంబాబుగౌడ్, దూపటి సుదర్శన్‌గౌడ్, కోశాధికారి తాళ్లపల్లి రవీందర్‌గౌడ్, విగ్రహ దాత మండ రాజుగౌడ్, దూపటి కనకయ్యగౌడ్, బూర సుమన్‌గౌడ్, గాదెగోని శ్రీనివాస్‌గౌడ్, మండ మహేందర్‌గౌడ్, తాళ్లపెల్లి విజేందర్‌గౌడ్, దూపటి చేరాలుగౌడ్, దూపటి ఆనంద్‌గౌడ్, సుదర్శన్‌గౌడ్, గాంధీగౌడ్, బుచ్చిరాములుగౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, దూపటి కిరణ్‌గౌడ్, దూపటి నవీన్‌గౌడ్, దూపటి కర్ణాకర్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, బైరి మురళి, గజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చలపర్తిలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండలంలోని చలపర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. డా.వృద్ధిరాజ్ 63మందికి బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. మన చుట్టు ఉన్న గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మన పరిసరాల చుట్టు పగిలిన పెంకులు సీసాలు, కొబ్బరి చిప్పలు, టైరుముక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. రాబోయే వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, పంచాయతీ కార్యదర్శి కావ్య, ఆశా కార్యకర్త జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## అశోక్‌నగర్ సైనిక్ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

ఖానాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

విద్యార్థుల పర్యవేక్షణలో ఎలాంటి శ్రద్ధలేని అశోక్‌నగర్ సైనిక్ కళాశాల ప్రిన్సిపాల్ చర్యలు తీసుకోవాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. అశోక్‌నగర్‌లో ఉండబడిన గిరిజన సంక్షేమ సైనిక్ పాఠశాల, కళాశాలలోని ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ చదువుతున్న వజ్జ సాయివర్ధన్‌ను డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వజ్జ సాయివర్ధన్‌ను డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న పల్లె మోహన్ అనే విద్యార్థి రూమ్‌లో బంధించి సుమారు మూడు గంటల పాటు విపరీతంగా కొట్టి సాయివర్ధన్‌ను భయభ్రాంతులకు



గురి చేయడం మూలానా సాయి వర్ధన్ అదృశ్య పరిస్థితికి దారి తీసిందని కళాశాలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ హౌస్ మాస్టర్‌లు పర్యవేక్షణ చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ పరిస్థితి దాపురించిందని పాఠశాలలోని విద్యార్థుల పట్ల సరైన పట్టింపు లేని ప్రిన్సిపాల్ సాయివర్ధన్ బయటికి వెళ్తున్న సమయంలో తన సిబ్బంది ఏం చేస్తున్నారో కూడ తెలుసుకోలేని విధానంను అనుసరించి ఇప్పుడు మిస్సింగ్ కేసు నమోదు చేద్దామని సాయివర్ధన్ పేరెంట్స్‌ను కాపాడుకోవడం సబబు కాదని దీని బట్టి చూస్తే ఎంత నిర్లక్ష్యంతో ప్రిన్సిపాల్ పాఠశాల, కళాశాలను నడుపుతున్నారో వారి చిత్త శుద్ధి ఎలా ఉందో అర్థమవుతుందని విద్యార్థులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, హౌస్ మాసర్టర్‌లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దబోయిన సంజీవ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కుంజ నర్సింగరావు, సాంస్కృతిక కార్యదర్శి ఆలెం జంపయ్య, సిద్దబోయిన లక్ష్మీనారాయణ, జీనవ్, ఈక విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

## రాణిరుద్రమరెడ్డిని పరామర్శించిన బిజెపిరాష్ట్ర నాయకులు ఈటల రాజేందర్

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమరెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి మాతృమూర్తి గోగుల జయశ్రీ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ నర్సంపేటలోని వారి స్వగృహానికి వెళ్లి జయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వారితో పాటు వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాంనాయక్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కొండేటి శ్రీధర్, కాళిప్రసాద్, తిరుపతిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి సుందర్‌రాజ్ యాదవ్‌ను గెలిపించుకుందాం

నర్సంపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో పట్టణ ఉపాధ్యాయులు మద్దెల శ్యామ్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి డ్యాగల శ్రీనివాస్ హాజరై కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి(ఎమ్మెల్సీ) అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్ గెలుపుకోసం బీసీ సంఘాలు ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ సంఘం మండల గ్రామ నాయకులు, మీ గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి బీసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్‌రాజ్‌యాదవ్ విజయం కోసం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జి చెన్నూరి రవిముదిరాజ్, పట్టణ ఉపాధ్యాయులు మద్దెల శ్యామ్‌కుమార్‌యాదవ్, పట్టణ కార్యదర్శి గండ్ల శ్రీనివాస్, మరపాక రమేష్‌లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మన బాస్‌లు ప్రజలే

## ప్రతి కార్యకర్త యుద్ధ సైనికుల పనిచేయాలి

## భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



*రేగొండ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

ఓటు వేసి గెలిపించిన ప్రజలే మనకు బాస్‌లు అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రసంగించారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చేది తెలవదని సిద్ధంగా ఉండాలని దిశ నిర్దేశం చేశారు. కార్యకర్తలు పార్టీ కోసం యుద్ధ సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు. నాతో పాటు 20 ఏళ్లుగా కష్టపడ్డ కార్యకర్తలకు లాభం చేకూర్చేలా కృషి చేస్తానని అన్నారు. పాత, కొత్త కార్యకర్తలు కాకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. పార్టీలో ఉంటూ ప్రతిపక్ష నాయకులకు కొమ్ము కాస్తూ, అర్ధరాత్రులు ఫోన్ చేస్తున్న కార్యకర్తలను గుర్తిస్తామని తెలిపారు. పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలు నాకు తెలుసని వారికి తప్పకుండా న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. బీసీ సంక్షేమం కోసం, ఎస్సీ వర్గీకరణ కోసం తన పదవిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పక్కకు పెడుతున్నారని అన్నారు. బిసి డిక్లరేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో మొదటగా ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. అబద్ధాలు కెసిఆర్ కుటుంబంలోనే పుట్టాయని ఆరోపించారు. పది సంవత్సరాలు పనిచేసిన బిఆర్ఎస్ నాయకులు అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. నేను గెలిచిన నాటి నుండి నియోజకవర్గంలో అనేక రహదారులను అభివృద్ధి చేస్తానని గుర్తు చేశారు. మండలాలలో, నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ముందు వరుసలో ఉంటున్నామని తెలిపారు. కార్యకర్తలు స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముందు వరుసలో ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి గ్రూపు తగాదాలు లేకుండా పార్టీ కోసం పనిచేయాలని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కొడవటంచ ఆలయ చైర్మన్ ముల్కనూర్ బిక్షపతి, కాంగ్రెస్ మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు బూర్గుల ప్రమాదా దేవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు సరస్వతి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీదేవి, బుగులోనికి జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, నాయకులు పున్నం రవి, పొన్నగంటి బ్రహ్మం, మేకల బిక్షపతి, మైస బిక్షపతి, పటెం శంకర్, కోలెపాక సాంబయ్య, భలే రావు మనోహర్ రావు, బానోతు రవీందర్, కోయిల క్రాంతి, పత్తి ప్రభాకర్, మమ్మద్ తాజోద్దీన్, కట్ల చిన్ని పటేల్, నిమ్మల విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

## రాష్ట్ర స్థాయి పరీక్షలో సన్ వ్యాలీ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

*భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :*



గణిత విశ్లేషణ సంఖ్యా శాస్త్రం అనంత శ్రేణులు అవిరామ భిన్నాల వంటి గణిత విభాగాలలో విశేష కృషి జరిపిన ప్రపంచ ప్రఖ్యాత గణితమేధావి భారతీయుడు శ్రీనివాస్ రామానుజన్ అయ్యంగార్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వారు విద్యార్థుల్లో దాగి ఉన్న గణిత ప్రతిభను వెలికి తీసే క్రమంలో పుల్లూరిరామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సన్ వ్యాలీ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి సీనియర్ విభాగంలో ఎనిమిదవ తరగతికి చెందిన ఎం.నిత్య జూనియర్ విభాగంలో నాలుగవ తరగతికి చెందిన ఎన్. రుద్రాంష్ మరియు జిల్లాస్థాయికి వి.నిహాన్, ఎం హార్థిక్, దీక్షిత ,శ్రేష్ఠ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ నిత్యజీవితంలో ఉపయోగపడే మ్యాథ్స్ సంఖ్యలు, సంజ్ఞలు,గణిత భావనలు క్రమశిక్షణను, సమస్య సాధనను పెంపొందించేలా ఉపయోగపడతాయని ప్రతి విద్యార్థి గణితం పట్ల మక్కువ పెంచుకోవాలని ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా తయారు కావాలని డైరెక్టర్లు మైనాల సురేష్, మీనం సతీష్, వేముల శంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కోటగుళ్లలో ఈజీఎస్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు

### పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో ఎల్ భాస్కర్

*గణపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త*



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో ఈనెల 26న శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి ఆలయం ముస్తాబవుతుంది. ఇందులో భాగంగా ఈజీఎస్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా పారిశుద్ధ్య పనులు పిచ్చి చెట్ల తొలగింపు కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగా గణపురం ఎంపీడీవో ఎల్ భాస్కర్ మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఈజీఎస్ కూలీలు చేస్తున్న పనులను పర్యవేక్షించారు. శివరాత్రి పర్వదినానికి తక్కువ సమయం ఉండడం వల్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో అన్నారు. శివరాత్రి మహోత్సవాలకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి తదితరులు ఉన్నారు.

## మణుగూరు ఎక్స్‌ప్రెస్‌రైలు నిలుపుదలను కొనసాగించాలి

*గార్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:*

గార్ల రైల్వేస్టేషన్‌లో మణుగూరు సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల యదావిధిగా పునరుద్ధించాలని కాంగ్రెస్‌పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఏబ్లాక్ అధ్యక్షులు ఎంఏ జలీల్ ప్రభుత్వాన్ని కోరారు. మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలను పునరుద్ధించుటకు కృషి చేయాలని కోరుతూ ఆయన మంగళవారం మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాంనాయక్‌ను హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా సానుకూలంగా స్పందించి అనంతరం మణుగూరు సూపర్‌ఫాస్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదలను పునరుద్ధించుటకు కృషి చేయాలని రైల్వే జిఎంతో ఎంపి పోరిక బలరాంనాయక్ ఫోన్‌లో మాట్లాడారు.

## మినిబ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, ఫిబ్రవరి18 ప్రభాతవార్త:*



బ్యాంకు రద్దిదృష్ట్యా చిన్నమొత్తంలో జరగాల్సిన పనుల ఆలస్యం కాకుడదనే ఉద్దేశ్యంతో వినియోగదారులు మినిబ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా గార్ల బ్రాంచి మేనేజర్ దిలీప్‌కుమార్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోస్టాఫీస్ సెంటర్ సమీపంలో వినియోగదారుల సౌకర్యార్థం బొగ్గారపు నాగేశ్వరరావు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రీమ్ ఆన్‌లైన్ సెంటర్ (మినిబ్యాంకు)ను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బ్యాంకు రుణాల అందించే ఏర్పాటు వేగవంతం చేయడానికి, బ్యాంకులో రద్ది, పనిఒత్తిడి తగ్గించే క్రమంలో మినిబ్యాంకు సేవలు ఉపయోగపడుతాయన్నారు. చిన్నమొత్తాలలో సుమారు 20వేల రూపాయల లోపు సొమ్మును బ్యాంకులో జమా, విత్‌డ్రా చేయడం, అకౌంట్ ప్రారంభం, కెవైసి ఓపినింగ్, తదితర వంటి చిన్నమొత్తాల పనులను మినిబ్యాంకు ద్వారా సేవలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, వినియోగదారులు, తదితరులున్నారు.

## పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షలు వాయిదా

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ పరిధిలో ఈనెల20 నుంచి జరగనున్న పీజీ నాన్ ప్రొఫెషనల్ మొదటి సెమిస్టర్ పరీక్షలను దేశవ్యాప్తంగా జరగనున్న వివిధ పరీక్షల దృష్ట్యా వాయిదా వేస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ పరీక్షలు ఎప్పుడు నిర్వహించే తేదీని తర్వాత ప్రకటిస్తామని వారు తెలిపారు.

## అన్నరం షరీఫ్ దర్గాను సందర్శించిన మైనార్టీ సంక్షేమ అధికారి

*పర్వతగిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



పర్వతగిరి మండలంలో గల అన్నారం షరీఫ్ దర్గాను కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి టి.రమేష్ మంగళవారం దర్గాను సందర్శించి తాము పరిశీలించిన రిపోర్టు ప్రకారం తలనీలాల అవకతవకలపై ప్రాథమిక నివేదికలను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని తదుపరి విచారణ వక్స్ బోర్డు వారు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ లో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

### కేసు నమోదు

*కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని విలాసాగర్, గంగారం గ్రామాలలో సుమారు మధ్యాహ్నం 4గంటల ప్రాంతంలో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు, వాహన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ ని, అట్టి ట్రాక్టర్ ని గంగారం క్రాస్ రోడ్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఈ సందర్భంగా సరైన వాహన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినచో అట్టి వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటాం అని కాటారం ఎస్సై ఎం . అభినవ్ హెచ్చరించారు.

# అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ స్కూళ్లను వ్యతిరేకించండి

*మహబూబాబాద్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తూ అంగన్వాడి కేంద్రాలకు పోటీగా పిఎం శ్రీ స్కూళ ఏర్పాటును వ్యతిరేకించాలని సిఐటియు అనుబంధ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బెస్త సంపూర్ణ, దారా స్నేహబిందులు కోరారు. మంగళవారం ఐసిడిఎస్ జిల్లా అధికారిని ధనమ్మకు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో పీఎం శ్రీ స్కూల్స్ కింద మూడు కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ స్కూల్ ప్రారంభించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రీ ప్రైమరీ స్కూళ్లకు ఫోర్ ప్లస్ వారందరికి ప్రీ ప్రైమరి ఎడ్యుకేషన్ కింద సెంటర్‌కి రూ.కోటి చొప్పున ఖర్చుపెట్టి స్కూల్స్ నడుపనున్నట్లు ప్రకటించిందన్నారు. ఎన్నికల కోడ్ పూర్తికాగానే ఈ స్కూళ్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం అంగన్వాడి సెంటర్లు 30నెలల నిండిన పిల్లలను అమ్మబడి నుండి ఆటలు, పాటలు, విద్యలకు అంగన్వాడి కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీఎం శ్రీ కేంద్రాలు ప్రారంభమైతే అంగన్వాడి కేంద్రాలు మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్యేక నిధులు కేటాయించి అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయడం ద్వారా అటు పిల్లలకు, ఇటు ఐసిడిఎస్ సిబ్బందికి న్యాయం జరుగుతుందన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పిఎం శ్రీ సెంటర్లను ప్రారంభించడం అంటే అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేయడమే అన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం దీనిని విరమించు కోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్వాడిలందరు కలసి ఐక్యంగా పెద్దఎత్తున పోరాటాలకు సిద్దమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, ఆండాలు, అనిత, రాణి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.






మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం


## విద్యుత్‌కు అంతరాయం

*మహబూబాబాద్,పిబ్రవరి18,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మండలంలోని 33కెవి అమనగల్ విద్యుత్ సబ్‌స్టేషన్ 11కెవి లైన్ పై పనులు జరుగుతున్న నేపథ్యంలో అమనగల్ సబ్‌స్టేషన్ పరిధిలో అమనగల్, బలరాంతండా, బోరింగ్‌తండా, భజనతండా, ధరావత్‌తండా, గుండాలగడ్డతండా, వావిలాల గ్రామాల్లో విద్యుత్ సరఫరాను ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్‌శాఖ అధికారులు మంగళవారం ఒ క ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డివో

*కురవి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి జాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను మంగళవారం మహబూబాబాద్ ఆర్డివో కృష్ణవేణి, డిఎస్పి తిరుమల రావులు పరిశీలించారు. సంతస్థలం, దేవాలయ కళ్యాణ మండపం ప్రాంతం, ఎస్సారెస్పి కెనాల్‌రోడ్, ఆర్టీసీ బస్సులు నిలిపే ప్రదేశం, తెప్పోత్సవం జరిగే ప్రదేశం, చెరువు గట్టును పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగాణంలో జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. వారి వెంట సిఐ సర్వయ్య, ఎస్సై సతీష్, ఈవో విజయ్‌కుమార్, తహశీల్దారు సునిల్ కుమార్, ఆలయ ఛైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, జనార్ధన్‌రెడ్డి, శ్రీను, బిక్షపతి, సోమ్ల తదితరులు ఉన్నారు.

## ఆసుపత్రికి వచ్చే రోగులతో మర్యాదగా మాట్లాడాలి

**-జిల్లాలో పలు ఆసుపత్రులను తనిఖి చేసిన**

**-డియంహెచ్‌వో మురళిధర్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*



ఆసుపత్రులకు వచ్చే రోగులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారికి సేవ చేయాలని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని లక్ష్మినర్సింగ్‌హోమ్‌ను తనిఖీ చేసి ఆసుపత్రి డాక్టర్ ఇంద్రసేనారెడ్డి అందించే సేవలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో ధరల పట్టికను ప్రదర్శించాలన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది అర్హత సర్టిఫికెట్‌లను తనిఖీ అధికారులకు చూపించాలన్నారు. హాజరు పట్టికలో సిబ్బంది హోదాను రాయాలన్నారు. సిబ్బంది మారినట్లైతే వారి వివరాలను జిల్లా కార్యాలయానికి జీరాక్స్ కాపిని పంపించాలన్నారు. స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు, గైనకాలజిస్టులు మాత్రమే స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత శిశువు ఆడ, మగ అని తెలుపడం చట్టరిత్య నేరం అన్నారు. స్కానింగ్ సెంటర్లలో ఫామ్ ఎఫ్ ఏ ప్రతి రోజు ఆన్‌లైన్ చేయాలని, ఆన్‌లైన్ చేసిన ఫారాలను ప్రతినెల 5వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ తనిఖీల్లో ప్రొగ్రాం అధికారులు డాక్టర్ విజయ్‌కుమార్, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, సబ్‌యూనిట్ అధికారి రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## రేషన్ డీలర్ జర్పుల శ్రీను మృతి

*మరిపెడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*



అనారోగ్యంతో అకాల మృతి చెందిన రేషన్ డీలర్ జర్పుల శ్రీను కుటుంబానికి అండగా ఉంటామని మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు అన్నారు. మండలంలోని జర్పుల తండాకు చెందిన జర్పుల శ్రీను(45) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతిచెందాడు. మృతునికి బార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న మరిపెడ తహశీల్దారు దొడ్డారపు సైదులు శ్రీను మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ నిబందనల మేరకు రేషన్ దుకాణాన్ని తమ కుటుంబ సభ్యులకు అయ్యేవిధంగా కృషిచేస్తానన్నారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డిమల్ల శరత్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సందీప్, రేషన్ డీలర్లు అనంతగిరి వెంకన్న, కిషన్, దాసయ్య, శ్రీను, మల్లయ్య, రామన్న, భద్రయ్య, రాము, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేదిస్తే కఠిన చర్యలు

*బయ్యారం,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*




మహిళలను వేదిస్తే నూతన చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని షీ టీం ఆర్ ఎస్సై సునంద, బయ్యారం ఎస్సై కె.తిరుపతిలు అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు బయ్యారం జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చిన ఫోన్‌కాల్స్ మాట్లాడొద్దని, వాట్సప్ గ్రూప్‌లో వచ్చిన లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల గురైతే 1930టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్‌చేసి సమస్యను పరిష్కరించుకోవాలని, మహిళలు ఆపద సమయంలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టీ సెఫ్ యాప్‌ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలన్నారు. సోషల్‌మీడియా వాడుతున్న వారు వాటి పరిధిని తెలుసుకోవాలన్నారు. మానవ అక్రమ రవాణా, ఉమెన్ సెఫ్టీ అండ్ సెక్యూరిటి, ఫోక్సో చట్టాలు తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో 8712656935కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో, హెడ్మాస్టర్ దేవేందర్, అధ్యాపకులు ధనుంజయ, లావణ్య, అద్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది అరుణ, పార్వతి, సౌభాగ్య, రమేష్, భరోసా జయశ్రీ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా పోలీస్ డ్యూటి మీట్‌లో సిల్వర్‌మెడల్ సాదించిన

**-అంజయ్యను అభినందించిన జిల్లా ఎస్పి**

*మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

ఈ నెల 10 నుండి 15వరకు ఝూర్ఖాండ్ రాష్ట్రం రాంచిలో జరిగిన 68వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో యాంటీ సబటేజ్ చెక్ రూమ్ సెర్చ్ విభాగంలో తెలంగాణ తరుపున పాల్గొన్న అంజయ్య సిల్వర్ మెడల్ సాదించాడు. ఈ మేరకు ఝూర్ఖాండ్ రాష్ట్ర ఐజి ఎస్.కె సిహ్నా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ అంజయ్యను శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. అభినందించిన వారిలో రిజర్వ్ డిఎస్పి శ్రీనివాస్, విజయ్ ప్రతాప్, అడ్మిన్‌రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది ఉన్నారు.



## యుద్ధభేరి పోస్టర్ ఆవిష్కరణ

*మహబూబాబాద్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*




సిపిఎస్, ఓపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం సబ్‌రిజిస్ట్రర్ రవీంద్రబాబు చేతుల మీదుగా సంబందిత యుద్ధభేరి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిఎస్‌సిపిఎస్ ఈయు జిల్లా అధ్యక్షుడు నాగమణి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె మోబిన్ అహ్మద్‌లు మాట్లాడుతూ మార్చి 2న హైద్రాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద పాత పెన్షన్ పునరుద్దరణ కొరకు నిర్వహించ ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జెఏసి నాయకులు సింగు రమేష్, ఎం.డి రఫిక్, నరేష్, రాజు, మార్తమ్మ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎంపి ఈటెల రాజేందర్

*కురవి,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*



మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ మహబూబాబాద్ పర్యటనలో భాగంగా మంగళవారం కురవిలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వమించారు. రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆయురారో గ్యాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. వారి వె ంట మాజీ ఎంపి సీతారాంనాయక్, తదితరులు ఉన్నారు.

## రైతన్నల బాంధవుడు ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు

పర్వతగిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



రైతన్నల కష్టాన్ని తక్షణమే తీర్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు రైతు బాంధవుడని రావూరు గ్రామ రైతులు సంతోషాన్ని వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ఆకేరు పరివాహక ప్రాంతంలో నీళ్ల లేక పొలాలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందిన పర్వతగిరి మండలంలోని రావూరి దుబ్బతండ, పెద్దతండా అన్నారం రైతులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే సొంత నిధులు, ప్రత్యేక చొరవతో మండల పరిధిలోని పంట కాలువలకు కెనాల్ నీళ్ల వచ్చాయి స్థానిక రైతులు కోరిక మేరకు ఎమ్మెల్యే కే.ఆర్నాగరాజు సొంత నిధులతో పుడ్చుకుపోయిన మట్టి కెనాల్ కాలువలో చెత్త చెట్లను పిచ్చి మొక్కలను తొలగించి నీరు పారేలా చేశారు. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి వెంకటేశ్వర్లు రాయపర్తి మండలం కొత్తూరు గ్రామం మీదుగా మండలంలోని రావూరు వరకు నీరు అందడంతో పంట పొలాలు ఎండకుండా కాపాడిన స్థానిక ఎమ్మెల్యే మా దేవుడి అంటూ రైతులకు బాంధవుడు మా ఎమ్మెల్యే అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు దగ్గరుండి పని చేపించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అశోక్‌రావుకు రైతులు అభినందనలు తెలిపారు.

## గుడుంబా విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు

కాటారం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

కాటారం మండలంలోని ఆదివారంపేట గ్రామంలో ప్రభుత్వ నిషేధిత గుడుంబాను విక్రాయిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు తనిఖీ నిర్వహించగా దుర్గం లక్ష్మి అనే మహిళ ఇంటిలో 10 లీటర్ల గుడుంబా దొరికినట్లు కాటారం ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. ఈ మేరకు ఆమే పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్బంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ.. ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారు చేసిన అక్రమంగా విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఎం . అభినవ్ హెచ్చరించారు.

## గ్రామదేవతల ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం ఫిబ్రవరి 18 ప్రభాత వార్త



గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల ంలోని మాధవరావుపల్లి కాలనీలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపి, గ్రామ దేవతల ఆశీర్వాదంతో ఈ ప్రాంతం దినదినాభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో జీవించాలని గ్రామ దేవతలను వేడుకు న్నారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్థులు ఉన్నారు.

## అంతర్జాతీయ సదస్సుకు జితేందర్

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :

రేపటినుండి మూడు రోజులు నావి ముంబైలో జరిగే భౌతికశాస్త్ర పదార్థ విభాగానికి సంబంధించి న అంతర్జాతీయ సదస్సుకు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భౌతికశాస్త్ర అధ్యాపకుడు జితేందర్ హాజరై తమ పరిశోధన పత్రాన్ని చదువుతారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ప్రవీణ్ కుమార్, జితేందర్ రాసిన పరిశోధనా పత్రానికి ముంబై నుండి సదస్సు నిర్వాహకులు ఆహ్వానం ఇదివరకే పంపడం జరిగింది. వీరిద్దరిని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ప్రత్యేకంగా అభినందించారు.

## పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంలో బీసీలకోటా పెంచాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :



పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంకింద విదేశాలకు వెళ్లే బీసీ విద్యార్థుల సంఖ్యను పెంచాలనే ప్రతిపాదిత ఫైలుపై ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు ముఖ్యమంత్రికి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డాక్టర్ శేషు మాట్లాడుతూ పూలే విదేశీ విద్యాజ్యోతి పథకంద్వారా ప్రతిసంవత్సరం ప్రభుత్వం ఉన్నత చదువులకోసం విదేశాలకు 300 మంది బీసీ విద్యార్థులను విదేశాలకు పంపిస్తున్నారు. కానీ పథకానికి దరఖాస్తు చేసుకునే వారిసంఖ్య పెద్దమొత్తంలో ఉండటంవలన విదేశాలకు వెళ్లి చదువుకోవాలనే బీసీవిద్యార్థుల కల కలగానే మిగిలిపోతున్న నేపథ్యంలో విదేశాలకు పంపే విద్యార్థుల సంఖ్యను 300 నుండి 1000 కి పెంచాలనే ప్రతిపాదిత ఫైలు ఆరునెలలుగా ముఖ్యమంత్రి వద్దనే పెండింగ్‌లో ఉండటంవలన బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. కాబట్టి సంబంధిత ఫైలు పై ముఖ్యమంత్రి తక్షణమే నిర్ణయం తీసుకోవాలని బీసీ జాక్ తరఫున ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో ఫ్రెషర్స్‌పార్టీ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :




కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో ఫ్రెషర్స్‌పార్టీ ముఖ్యఅతిథిగా అర్థశాస్త్ర విభాగాధిపతి పాలకమండలి సభ్యులు దూరవిద్య కేంద్ర సంచాలకులు హాజరై మాట్లాడుతూ అర్థశాస్త్రం చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉందని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదని, సమయపాలనను పాటిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి స్థితిలో ఉండాలని తెలిపారు. ఇతర అర్థశాస్త్ర అధ్యాపకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విద్యాసాగర్ డాక్టర్ సాంబశివరావు డాక్టర్ రాజేష్ డాక్టర్ రమేష్ డాక్టర్ సత్యనారాయణ పీజీ మొదటి సంవత్సరం రెండవ సంవత్సర విద్యార్థులు పాల్గొని ఆటపాటలతో ఆలరించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

పినపాక ప్రభాత్ వార్త, ఫిబ్రవరి 18.



అక్రమంగా ఇసుకను రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ వి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. మండల పరిధిలోని ఇ బయ్యారం ఎక్స్ రోడ్లో రెవిన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన పలు వాహనాలను అపి తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. మండల పరిధిలోని గోదావరి నది, వాగులలో నుంచి ఇసుక అక్రమ రవాణా చేసిన వాహనాలను సీజ్ చేసి, కేసు నమోదు చేయడం జరుగుతుందని అయన హెచ్చరించారు. చెక్పోస్ట్ వద్ద 24/7 తనిఖీ ఉంటుందని అయన తెలిపారు. మండల వ్యాప్తంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలించి నట్లయితే స్థానిక పోలీస్ శాఖకు సమాచారం అందించాలని ఆయన కోరారు. చెక్ పోస్ట్ లో రెవెన్యూ సిబ్బంది సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అందాల పుష్పాలు

### అందనంత ఎత్తులో విరబూసిన చెట్టు

చిన్నగూడూరు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త



ప్రకృతి రమణీయతలతో పుష్పాలు అంటే అందరికి ఇష్టం.అలా ఇష్టమైన పువ్వులు మనకు అంతనంత ఎత్తులో ఉంటే ఏమి చేయాలో అర్థంకాదు అయినా ఆశ చావక వాటి వంక చూస్తూ ఉబ్బి తబ్బిపోయి మైమరచిపోతాము. అటువంటి అరుదైన దృశ్యం చిన్నగూడూరు మండలంలోని జయ్యారం గ్రామంలో వార్త కెమెరాకు చిక్కింది. దీంతో వార్త రిపోర్టర్ తన ఫోన్‌లో కెమెరాతో విరబూసిన ఆఫ్రికన్ జాతికి చెందిన స్పాతోడియా కంపానులాట జాతికి చెందిన చెట్టును బందించారు. ఆ చెట్టుకు విరివిగా అందంగా పూసిన పువ్వులు ఎవరికి అందకుండా ఆహ్లాదాన్ని కలుగజేస్తున్నాయి. అదుకే ప్రకృతిని ప్రేమించు, ఆరాదించు అది మనకు ప్రేమను, ఆనందాన్ని ఇస్తుంది.

## దాడికేసులో వ్యక్తి మృతి,కేసు నమోదు : ఎస్సై చిర్ర రమేష్‌బాబు

ఇనుగుర్తి,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త



ఈ నెల 10న మండలంలోని మిత్యాతండాకు చెందిన గుగులోతు రమేష్ (36)పై అదే తండాకు చెందిన బానోతు శంకర్ మిత్యాతండా పరిధిలోని లైన్‌తండ సమీపంలో దాడిచేయగా రమేష్ తలకు తీవ్రమైన గాయాలై చికిత్స పొందుతు సోమవారం హైద్రాబాద్ గాంధీ అస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు మృతుని బావమర్ది బానోతు ప్రవీణ్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు నెల్లికుదురు ఎస్సై రమేష్‌బాబు తెలిపారు.

## అధికలోడ్‌తో తరలిస్తున్న వాహనాలు సీజ్ : అర్టీఓ సాయిచరణ్

నెల్లికుదురు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

పరిమతికి మించి అధికలోడ్‌తో తరలిస్తున్న వాహనాలను సీజ్‌చేసినట్లు మహబాద్ అర్డీఓ సాయిచరణ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నెల్లికుదురు..తొర్రూరు రొడ్డుపై వాహనాల తనఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాము మహబాద్ నుండి నెల్లికుదురుకు వస్తున్న క్రమంలో పరిమతికి మించి ప్రయాణీకులను తరలిస్తున్న టాటా ఏసి ట్రాలీతో పాటు అటోను పట్టుకుని సీజ్ చేసి స్దానిక పోలీస్‌స్టేషన్లో ఉంచినట్లు తెలిపారు. లైసన్సు ఉన్న వ్యక్తులు మాత్రమే వాహనాలను నడుపాలని, లైసెన్సు లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్య కేసులు నమోదు చేస్తామన్నారు. అదే విదంగా అగ్రికల్చర్ రిజిస్టేషన్‌పై కొనుగోలు చేసిన ట్రాక్లర్ల యజమానులు అగ్రికల్చర్‌కు మాత్రమే సంబంధిత ట్రాక్టర్లను వినియోగించాలని, అంతేకానీ కమర్సియల్ పనులకోసం, అక్రమ ఇసుక తరలింపుకోసం వినియోగిస్తున్నారని ఫిర్యాదులు వస్తున్న నేపద్యంలో అగ్రికల్చర్‌కు కొనుగోలు చేసి కమర్సియల్ పనులకోసం వినియోగించే ట్రాక్టర్లపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, వాహనాలను రోడ్డు నిబంధల మేరకు అన్ని పత్రాలు తనఖీ సమయంలో వాహనం వద్దనే ఉండాలని సూచించారు. అర్టిఓ అధికారి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కెజిబివికి మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల

గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కస్తూర్బాగాంధీ బాలికల గురుకులాన్ని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ మంగళవారం



సందర్శించారు. ఆయనతో పాటు మహబూబాబాద్ మాజీ ఎంపి ప్రొఫెసర్ సీతారాంనాయక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా గురుకులంలో విధులు నిర్వహిస్తున్న బోధనా సిబ్బందిని కలిసి వారు మాట్లాడారు. తమ పార్టీ నుండి బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గురుకులం సిబ్బంది తమ సమస్యల గురించి కూడా ఎంపికి తెలిపారు. తమ సర్వీసులు రెగ్యులర్ కావాలని కోరగా కెజిబివి సిబ్బంది సమస్యలపై పార్లమెంట్‌లో తమ గళం వినిపిస్తామని వారికి హామీ ఇచ్చారు. వీరి వెంట బిజెపికి చెందిన జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన మాజీ ఎంపిటిసి భర్త....

మండలంలోని పొనుగోడు మాజీ ఎంపిటిసి భర్త బాదావత్ సోమునాయక్ బిజెపిలో చేరారు. ఈమేరకు మంగళవారం మహబూబాబాద్‌లో జరిగిన బిజెపి సమావేశంలో మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్ సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఆయనకు బిజెపి కండువా కప్పి ఎంపి తమ పార్టీలోకి ఆహ్వానించారు. అతనితో పాటు ఇదే మండలానికి చెందిన దారవాత్ దేవేందర్ కూడా బిజెపిలో చేరారు. వీరద్దరు గతంలో బిఆర్‌ఎస్‌పార్టీలో కొనసాగారు. కాగా విరి చేరికలను బిజెపి మండలశాఖ ప్రకటించింది.

## ఆదివాసీ మహిళా సదస్సుకు తరలిరావాలి

### తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ లక్ష్మయ్య

గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ఈనెల 24న గూడూరులో నిర్వహించనున్న ఆదివాసీ మహిళా జిల్లా సదస్సుకు పెద్దెత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య కోరారు. గూడూరులోని కొమురంభీం కాలనీలో మంగళవారి నిర్వహించిన తుడుందెబ్బ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 34 షెడ్యూల్ తెగలల్లో రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని డిమాండ్ చేసారు. విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఆదివాసీలకు న్యాయం జరగాలంటే వర్గీకరణ ప్ర క్రియ తప్పదని అన్నారు. ఇందుకొరకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో రూపొందిస్తున్న ఉద్యమ కార్యాచరణకు ఆదివాసీ విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఉద్యమ నేపథ్యంలోనే గూడూరులో జిల్లా మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, మేడ బుచ్చిరాములు, అర్రెం వీరస్వామి, కొట్టెం శ్రీనివాస్, గట్టి వెంకటేశ్వర్లు, చీమల శివకుమార్, గోపాల్, వాసం వీరస్వామి, పొడుగు రామారావు, లింగాల కిరణ్ పాల్గొన్నారు.

తుడుందెబ్బ మండల అడహక్ కమిటీ ఎన్నిక......

జిల్లా కార్యవర్గ సమావేశానంతరం తుడుందెబ్బ గూడూరు మండలశాఖ అడహక్ కమిటీని ఏర్పాటు చేసారు. కన్వీనర్‌గా ముయ్యబోయిన విజయ్, కో కన్వీనర్లుగా లింగాల స్వామి, చుంచ కిరణ్, తుర్స సుధాకర్, పొనక ప్రశాంత్‌లను ఎన్నుకున్నట్లు సమావేశం ప్రకటించింది.



## బస్సు కింద పడి గాయాలు

గూడూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

ద్విచక్రవాహనం బస్సు కిందకు దూసుకుపోయి ఆ వాహనంపై ఉన్న యువకుడు గాయపడిన సంఘటన మంగళవారం గూడూరులో జరిగింది. మండలంలోని గాజులగట్టు శివారు కొత్తతండాకు చెందిన బానోతు రవీందర్ అనే యువకుడు తన ద్విచక్రవాహనంపై వెళుతున్న క్రమంలో బసా ్టండ్ వద్ద లోనికి వెళుతున్న ఆర్టీసి బస్సు కిందికి దూసుకుపోయాడు. దీంతో బస్సు వెనక చక్రాల కింద పడిపోగా రవీందర్‌కు తీవ్రగాయాలయ్యాయి. అక్కడున్న వారు వెంటనే రవీందర్‌ను తొలుత స్థానిక సిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కొరకు



వరంగల్‌కు తరలించినట్లు తండావాసులు తెలిపారు. కాగా ఈ సంఘటనపై మంగళవారం రాత్రి వరకు తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## నిధులు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం

### ఎంపిడిఓకు పంచాయతి కార్యదర్శుల వినతి

కేసముద్రం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

యేడాది కాలంగా గ్రామపంచాయతీలకు ఎలాంటి నిధులు లేక గ్రామాలలో పంచాయతి పనుల నిర్వహణ తలకుమించిన భారంగా మారిందని, నానా ఇబ్బందులు పడుతున్నామని మండల పంచాయతి



కార్యదర్శుల ఫోరం ఆవేదన వ్యక్తం చేసింది. ఈమేరకు ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపిడిఓ క్రాంతికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొట్యూరి రాంబాబు మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు మాసం నుండి నిధులు లేక పారిశుద్య నిర్వహణ, నీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి పనుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా ఐఎంఎఫ్‌ఎస్‌లో పెండింగ్‌లో ఉన్న చెకు ్కలను ట్రెజరీకి అనుసంధానం లేకుండా నేరుగా చెల్లింపులు జరిపే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేసారు. నిధులు లేకుండా గ్రామపంచాయతీల్లో ఏ సమస్యను పరిష్కరిం చలేకపోతున్నామని వాపోయారు. దీనిని ధృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఈసంపెల్లి నాగార్జున, రాజు, కోల దర్గయ్య, రఘువీర్, శైలజ, అరుణ్, జ్యోతి, రమ్య, మంజుల, నివాస్‌రెడ్డి, వినయ్, శ్రీనివాస్, రాజేష్, వినోద్, వాణి, స్వరూప పాల్గొన్నారు.

## ఈర్యతండ అంగన్‌వాడిలో అన్నప్రాసన

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

చెన్నారావుపేట శివారు ఈర్యతండ అంగన్‌వాడి కేంద్రంలో అంగన్‌వాడి టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో ధరంసోతు లింగయ్య దంపతుల ద్వితీయ కుమారుడు లక్కికి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పీఎస్ టీచర్ ఆరాధన, గుగులోతు లలిత, గుగులోతు అనిత, ధర్మసోతు శిరీష, ధర్మసోతు రోజా, ధర్మసోతు నేజి, గుగులోతు కళ్యాణి, బానోతు శ్రీవాణి, ధర్మసోతు మాలశ్రీ, పిల్లలు పాల్గొన్నారు.






## విద్యార్థులకు వేమన పుస్తకాల అందజేత

చెన్నారావుపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సిద్దార్థ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు



వేమన ఆధ్యాత్మిక పుస్తకాలు మంగళవారం అందజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న ముదురు పద్మ అనే ఉపాధ్యాయురాలు అందించిన పుస్తకాలను సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్షయవ్యాదిపై అవగాహన

దుగ్గొండి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయవ్యాదిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డా.రాకేష్ మాట్లాడుతూ క్షయవ్యాది వచ్చిన



వారు బయపడవద్దన్నారు. ఆరు నెలలు మందులు వాడితే తగ్గుతుందన్నారు. క్షయ వ్యాది సోకిన వారు మాస్కుపెట్టుకొని బయటికి రావాలన్నారు. తుంపర్ల వల్ల మరొకరికి సోకుతుందన్నారు. పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనుమానితుల నుండి తెమడ పరీక్షలు చేశారు. దుగ్గొండి 29మందికి, కేశవపురంలో 40మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సూపర్‌వైజర్ శ్రీధర్, ఎల్‌టి స్వప్న, హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, ఆశాలు సునిత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సందర్భంగా రేవంత్‌రెడ్డికి పాలాభిషేకం

నెక్కొండ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలో అంబేద్కర్ సెంటర్లో నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన పాలాభిషేకం మాదిగ రిజర్వేషన్ ఏబిసిడి వర్గీకరణలో అమలు చేయుటకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వర్గీకరణలో ఆమోదించిన సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాటం ఒదర్భంగా వచ్చిన ఈ రిజర్వేషన్లు ప్రభుత్వ అసెంబ్లీలో ప్రవేశపెట్టి అసెంబ్లీలో తీర్మాణించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నెక్కొండ మాదిగ పోరాట సమితి నుంచి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డూరి కుమార్, ఇటికాల సంజీవయ్య, కందిక వీరస్వామి, నల్లగొండ సమ్మయ్య, వనప్రేమికుడు కంకణాల మహేష్, మాదారపు పీరయ్య పాల్గొన్నారు.



# భోజన సౌకర్యాలను మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహ సంక్షేమ గృహాలు, అంగన్ వాడి కేంద్రాలలో అల్పాహారం, భోజన సౌకర్యాలు అమలును మరింత మెరుగు పరచేందుకుమండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని మండల ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.మంగళవారం మండల ప్రత్యేక అధికారులతో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, అంగన్ వాడి కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం, సంక్షేమ వసతి గృహాల్లో అల్పాహారం, భోజన సౌకర్యాలు, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేయు అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి అన్ని మండలాల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాల్లో భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు. ఇదొక నిరంతర ప్రక్రియగా జరగాలని సూచించారు.



ఆహార పదార్థాల శుభ్రత, పోషక విలువలు, వంటగదుల నిర్వహణ, భోజన పరిమాణం, మెనూ అమలు తదితర అంశాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ చర్యల ద్వారా విద్యార్థులకు అధిక పోషక విలువలున్న ఉత్తమమైన భోజనం అందించాలనే ఉద్దేశ్యమని తెలిపారు. మండల ప్రత్యేక అధికారులను పాఠశాలలు మరియు సంక్షేమ వసతి గృహాలను సందర్శించి, అందుతున్న సౌకర్యాలను సమీక్షించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందుతున్న మెను, సౌకర్యాల తనిఖీ చేయాలని, తగినన్ని వసతులు కల్పించబడుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు. అలాగే టీచింగ్ సిబ్బంది సమయ పాలనను క్షుణ్ణంగా పరిశీలించి, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



నేరాల నియంత్రణ కోసం పోలీసు అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించి, పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో విచారణ, స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై ఎస్పి సమీక్ష జరిపి, కేసుల దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నేర స్థల పరిశీలన, సాక్ష్యాధారాల సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు సంబంధించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక రవాణా చేపట్టే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అధికారులంతా విజిబుల్ పోలీసింగ్ కి ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ సందర్శనలు , పట్టణంలో వార్డుల సందర్శనలు పెంచాలన్నారు. స్థానికంగా వుండే ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఏదైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే వెంటనే సమాచారం అందేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని, మహిళల పట్ల నేరాలపై వేగంగా స్పందించి, న్యాయం చేయాలన్నారు. వివిధ దొంగతనాల కేసుల్లో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసినట్లు ఎస్పి తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలపై సమీక్ష చేసిన ఎస్పి పలు ప్రమాదాలు జరిగిన చోటును హాట్ స్పాట్ గా గుర్తించి, వాటికీ గల కారణాలను తెలుసుకుని, అవసరమైతే ఇతర శాఖల సమన్వయం తో సమస్య పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు వర్టికల్ డిఎస్పి నారాయణ నాయక్, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి సమస్య లేకుండా చూడాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి18,ప్రభాతవార్త:*

రానున్న వేసవిలో రాష్ట్రంలో నీటి ఎద్దడి సమస్య లేకుండా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో ఆయా జిల్లాల కలెక్టర్లతో వారు మాట్లాడుతూ సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలుగకుండా విద్యుత్ సరఫరా, రైతుభరోసా, రబీ సీజన్కు సాగునీటి సరఫరా, కొత్త రేషన్కార్డుల జారీ, రేసిడెన్షియల్ పాఠశాలల సందర్శన తదితర అంశాలపై మాట్లాడారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంఆ ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రబీ సీజన్కు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి చర్యలు చేపట్టాలన్నారు. యూరియా కోరత లేకుండా చూడాలన్నారు. వ్యవసాయానికి, త్రాగునీటికి, విద్యుత్ రంగానికి విద్యుత్



సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అర్హత గల రైతుకు రైతుభరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలనలో రేషన్కార్డుల కొరకు వచ్చిన ధరఖాస్తులో అర్హులైన వారందరికి రేషన్కార్డులు జారీచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్కుమార్సింగ్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతుభరోసా కింద అర్హులైన వారికి పథకం వర్తింపజేయాలని, ప్రజాపాలనలో వచ్చిన ధరఖాస్తులను సబందిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో పురుషోత్తం, విద్యుత్శాఖ ఎస్.ఈ నరేష్కుమార్, డిఎస్ఓ ప్రేమ్కుమార్, డిఈవో విజయ నిర్మల, డిపిఓ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులతోనే ఎస్ఆర్కు గుర్తింపు

## ప్రణాళికా బద్ధంగా అకాడమీ సిలబస్

## విద్యతో పాటు అన్ని రంగాల్లో శిక్షణ

## దేశం నలు మూలల నుండి

## విద్యార్థులు ఎస్ ఆర్ కు

## 100 కు 100 శాతం ప్లేస్మెంట్స్

*హన్మకొండ బ్యూరో. ఫిబ్రవరి 18 (ప్రభాత వార్త)*

విద్యార్థుల వల్లనే ఎస్ ఆర్ కు మంచి గుర్తింపు వచ్చింది. ఎస్ ఆర్ లో ఒక ప్రణాళిక ప్రకారం అకాడమీ సిలబస్,దాని ప్రకారమే శిక్షణ ఇస్తున్నట్లు ,ఒక్క చదువే కాకుండా నేటి ఆధునిక యుగంలో అన్ని రంగాల్లో శిక్షణ ఇచ్చి 100కు 100 శాతం ప్లేస్మెంట్ ఇవ్వడం జరిగింది అని దీంతో దేశం నాలు మూలల నుండి ఎందరో విద్యార్థులు ఎస్ ఆర్ లో విద్యను అభ్యసిస్తున్నారు అని ఎస్ ఆర్ విద్యా సంస్థలు ఛైర్మెన్ వరదారెడ్డి అన్నారు.మంగళ వారం హన్మకొండలోని కాకాజీ కాలని లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమతీ రెడ్డి మహిళ కళాశాల కు (యు జి సి ) యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ ,(జె ఎన్ టీ యు ) జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ




నుండి స్వయం ప్రతి పత్తి హోదా వచ్చింది అన్నారు. దేశంలో ముఖ్య నగరాలలో గల కళాశాలలకు దీటుగా సుమతీ రెడ్డి మహిళ కళాశాల విద్యార్థినులకు కావలిసిన మెలకువలు నేర్పించి వివిధ రంగాల్లో రాణించడానికి దోహదం చేస్తున్నాము అని అన్నారు.స్వయం ప్రతి పత్తి హోదా వలన అకడమిక్ మెరుగు దల ,సాంకేతిక అభివృద్ధి ,కళాశాల అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. ఈ స్వయంప్రతిపత్తి సంస్థ తన విద్యార్థులకు సుసంపన్నమైన విద్యా అనుభవాన్ని అందించడానికి మరింత శక్తినిస్తుంది, ప్రపంచ శ్రామిక శక్తి యొక్క డైనమిక్ సవాళ్లకు వారిని సిద్ధం చేస్తుంది. నిలకడగా అత్యుత్తమ ప్లేస్మెంట్ రికార్డును కొనసాగిస్తోందని, విద్యార్థులందరూ ప్రతిష్టాత్మక బహుళజాతి కంపెనీలలో స్థానాలను పొందుతున్నారని ఆయన తెలిపారు. ఇది అమలు చేసే విద్య యొక్క నాణ్యత మరియు పరిశ్రమ కేంద్రీకృత విధానాన్ని ప్రతిబింబిస్తుంది, ప్రతి విద్యార్థి వారి కెరీర్లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని కలిగి ఉంటారని ఆయన అన్నారు.కళాశాల అద్భుతమైన విద్యా ఫలితాలను మరియు దాని విద్యార్థులలో న ర్వ తో ము ఖా భి వృ ద్ధి ని పెంపొందించడంలో ఖ్యాతిని కూడా కలిగి ఉంది అన్నారు. సురక్షితమైన క్యాంపస్ మరియు సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తుంది, ఇది ప్రతి విద్యార్థి యొక్క విద్యా మరియు వ్యక్తిగత వృద్ధికి మద్దతుగా రూపొందించబడింది అని అన్నారు . సుమతీ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ రజనీ రెడ్డి మాట్లాడుతూ, విద్యాపరమైన నైపుణ్యం మరియు విద్యార్థి సంక్షేమానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో సంస్థ అద్భుతమైన పురోగతిని సాధించిందని అని అన్నారు. ఉత్తేజకరమైన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని, విద్య ద్వారా మహిళలను సాధికార పరచడం, వారు విద్యాపరంగా మరియు వృత్తిపరంగా రాణించగల భవిష్యత్తును సృష్టించే లక్ష్యంలో సంస్థ స్థిరంగా ఉంది అని అన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల అధిపతులు, అడ్మినిస్ట్రేటివ్ అధికారి, అధ్యాపకులు, సిబ్బంది అందరూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆమె హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ అద్భుతమైన విజయానికి దారితీసిన ప్రతి ఒక్కరి కృషినీ,అంకితభావాన్ని ఆమె కొనియాడారు.

